-కూటమి ప్రభుత్వంలో రైతుల బతుకు ఆగం
-ప్రభుత్వ నిర్లక్ష్యంతో కష్టాలు పడుతున్న రైతులు
-ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మాజీ సిఎం

## మిర్చి రైతులను పట్టించుకోని
# బాబు

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19 : ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు.



2వ పేజీలో...



2వ పేజీలో...

## కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు
# తాకిడి

-భారీగా తరలివవ్తున్న భక్తులతో జనసంద్రం
-అయోధ్య రామాలయ పనులకు తీవ్ర అంతరాయం

అయోధ్య, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19 : మహాకుం భమేళా సందర్భంగా వారణాసి, అయోధ్య రామమందిరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. దీంతో ఈ రెండు నరగాల్లో వాహన రాక పోకలు కూడా ఇబ్బందిగా మారా యి. కుంభమేళా తిరుగు ప్రయాణ ంలో భక్తులు అయోధ్య, వారణాసి లను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో అయోధ్య రామమం దిరం నిర్మాణ పనులు ఆగిపోయాయని కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామాలయ నిర్మాణ పనులు 25 రోజులుగా ఆగిపోయినట్లు ఆయన తెలిపారు. మార్చి నెలలో పూర్తి కావాల్సిన పనులు జూన్ నాటికి అవుతాయని నృపేంద్ర వెల్లడించారు.



## భారత్ వద్ద చాలా డబ్బు
# ఉంది..

### అలాంటప్పుడు మనం ఎందుకు వారికి సాయం చేయాలి : డొనాల్డ్ ట్రంప్

డిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: భారత్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు మునుపటి బైడెన్ సర్కారు 21 మిలియన్ డాలర్లు కేటాయించడం, తాజాగా ట్రంప్ సర్కారు వాటిని నిలిపివేయడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా ప్రభుత్వం అందజేసే 21 మిలియన్ డాలర్లను ఇక నుంచి నిలిపివేస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు.

2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయ కమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.



# ఛత్రపతి శివాజీకి
# సిఎం రేవంత్ ఘన నివాళి

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరిం చేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు.

*అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం*
*కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి*
*పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ*
*బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్*



## మళ్లీ అధికారంలోకి
# రావడం ఖాయం

2వ పేజీలో...

## ఎపి మిర్చి రైతులను
# ఆదుకోండి



*-కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సిఎం చంద్రబాబు లేఖ*
*-మెరిట్ ప్రకారమే విసిల నియామకం చేపట్టామని వ్యాఖ్య*

2వ పేజీలో...



2వ పేజీలో...

## అక్రమ వలసదారులపై
# ఉక్కుపాదం

### కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు
### వీడియోను విడుదల చేసిన ఎలన్ మస్క్

వాషింగ్టన్, ఫిబ్రవరి19 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి. ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది.

అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య



2వ పేజీలో...

## లింగమతుల జాతరలో
## మంత్రి కోమటిరెడ్డి పూజలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: ఉప ఎన్నికలంటూ ..బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ త్వరలో ఉప ఎన్నికలు వస్తాయి అంటున్నారు. ఐదు ఏండ్ల వరకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా మీకు ఉనికి లేదు. అందుకే కేసీఆర్ ఇలాంటి మెసేజ్ లు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇదంతా కేవలం కార్యకర్తల్లో ధైర్యం నింపడానికేనని అన్నారు.



ఉప ఎన్నికలంటూ కార్యకర్తలను నమ్మించే యత్నం
కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి చామల

2వ పేజీలో...

## ఫామ్‌హౌజ్ వీడారు..
# కానీ ప్రజలను చేరుకోలేరు

భయపడేవారు. ఇప్పుడు సర్కారే దగ్గరుండి కల్తీ విత్తనాలు అమ్మిస్తోంది. ప్రైవేటు డీలర్లు 500 ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం లేదని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉందన్నారు. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయింది. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోంది. ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ గుంటూరు పర్యటన నేపథ్యంలో భారీగా జనం తరలి వచ్చారు. మిర్చి యార్డ్ బయటకు వచ్చిన వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతుండగా .. సీఎం అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో వినిపించకుండా పోయింది. అపై పక్కకు వచ్చిన ప్రజల నినాదాల నడుమే మీడియాతో బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చింది. ఈ క్రమంలో 'కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు ' అని వైసిపి అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడని చెప్పారు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయిందని, దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వలేదనీ, రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొందని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదని జగన్ ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయిందన్నారు. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోందని, ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలని జగన్ అన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైసిపి ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ తెలిపారు.

సుంకాలు కూడా చాలా ఎక్కువ. సుంకాల విషయంలో అమెరికా ఎన్నడూ భారత్‌ను చేరుకోలేదు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు మాత్రం మనం 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా..? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఏంటి..?' అంటూ ట్రంప్ ప్రశ్నించారు. ప్రభుత్వ వ్యవస్థలో సంస్కరణల కోసం టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సారథ్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)ను ట్రంప్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డోజ్ బాధ్యతలు చేపట్టిన మస్క్.. కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అమెరికాలో పన్ను చెల్లింపుదారులు కట్టే సొమ్మును వివిధ దేశాల కోసం ఖర్చు పెడుతున్నారని, వాటన్నింటినీ నిలిపివేస్తున్నట్లు ఇటీవల మస్క్ ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి అందజేస్తోన్న 21 మిలియన్ డాలర్ల (రూ.187 కోట్లు) తో పాటు బంగ్లాదేశ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి కేటాయించిన రూ.215 కోట్లుతోపాటు పాకిస్థాన్, నేపాల్ సహా పలుదేశాలకు కేటాయించిన సాయాన్ని డోజ్ శాఖ రద్దు చేసింది.

ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మహాకుంభమేళా సందర్భంగా అయోధ్య బాల రాముడి దర్శనార్థం వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయ దర్శన, నిష్క్రమణ ద్వారాలను విస్తరించాలని ప్రణాళికలు రూపొందించినట్లు నృపేంద్ర తెలిపారు. దీనికి సంబంధించి నిర్మాణ కమిటీలోని ముఖ్య సభ్యులందరూ నేడు ఆలయాన్ని పరిశీలించి చర్యలు చేపడతారని చెప్పారు. అలాగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో భక్తుల బూట్లు, చెప్పులు ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. రామ జన్మభూమి సముదాయంలోని 11వ నంబర్ గేట్ నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభ మయ్యాయని, అయితే భక్తుల తాకిడి వల్ల గేట్ నంబర్ 3 పనుల పూర్తి ప్రస్తుతం సాధ్యం కాదని చెప్పారు. అయితే ప్రస్తుతం మహాకుంభమేళాకు భక్తుల తాకిడి కొంతమేర తగ్గినందున ఇప్పటికే సిద్ధం చేసిన తులసీదాస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు నృపేంద్ర తెలిపారు. మరోవైపు జూన్ నాటికి ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని, సెప్టెంబర్ నాటికి ప్రాకార నిర్మాణం పూర్తవుతుందని నిపేంద్ర వెల్లడించారు. కాగా, నేడు జరిగే సమావే శంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది



# మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

మొదటిపేజీ తరువాయి...





హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

## అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి...

బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

మొదటిపేజీ తరువాయి...

అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## ఫామ్‌హౌజ్ వీడారు..కానీ ప్రజలను చేరుకోలేరు

మొదటిపేజీ తరువాయి...

ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ గ్రాప్ పడిపోయిందని కార్యకర్తల ముందు అంటున్నారు. కేవలం కార్యకర్తలను ఉత్తేజ పర్చడానికే కేసీఆర్ కాంగ్రెస్ గ్రాఫ పడిపోయింది చెప్పారు. ఆయనకు చిత్తశుద్దే లేదు. చిత్త శుద్ధి ఉంటే ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ కి వచ్చి ప్రజల సమస్యలు చర్చించే వారుని ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయని బాంబు పేల్చారు. 'సిల్వర్ జూబ్లీ వేడుకలే ఇంపా÷-టñ÷ంట్. ఈ సీఎం ఇంతలా ప్రజల్లో వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదు. మనం ప్రతి సంవత్సరం ఆదాయం పెంచుకుంటూ పోయాం. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుంది. అదే అధికారులు ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చేయించుకోవడం రావడం లేదు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయి. మీరు సిద్ధంగా ఉండండి. మళ్లీ మనదే అధికారం.. మీరే ఎమ్మెల్యేలు అవుతారని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను చామల తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్‌ను ప్రజలు ఇక నమ్మేస్థితిలో లేరని అన్నారు.

## ఎపి మిర్చి రైతులను ఆదుకోండి

మొదటిపేజీ తరువాయి...

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు. సాగు వ్యయానికి, విక్రయధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు కోరారు. గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి, ధరలపై వివరాలను సీఎం సమర్పించారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య సరికొత్త అధ్యాయాన్ని సూచిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైస్ ఛాన్సలర్లను పూర్తి మెరిట్ ఆధారంగా నియమించామని తెలిపారు. భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గత పాలనలో రాజకీయ ప్రభావం, లాబీయింగ్‌తో వీసీల నియామక ప్రక్రియ బలహీనపడిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెరిట్ ఆధారిత వ్యవస్థ.. సేవ చేయడానికి అర్హులైన వ్యక్తులను నియమించేలా చేస్తుందన్నారు. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తూనే ఈ విధానం ఇప్పటికే ఫలితాలను అందిస్తోందని సీఎం వెల్లడించారు. మొదటిసారిగా ఎస్టీ మహిళ ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ వైస్ ఛాన్సలర్‌గా నియమితుల య్యారన్నారు. ఇది విద్య, సామాజిక న్యాయానికి గర్వకారణమైన మైలురాయిగా సీఎం పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లందరినీ సీఎం అభినందించారు. విద్య, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో వారి పదవీకాలం విజయవంతం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

## లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

మొదటిపేజీ తరువాయి...



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగ మంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు.బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

ఈ దేశంపైనా, సమస్యలపైనా పెద్దగా అవగాహన లేకపోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టంగా చెప్పుకోవాలి. సమర్థత లేకపోవడం వల్లనే లోక్‌సభలో ప్రజల సమస్యలపై గట్టిగా నిలదీయలేక చతికిల పడుతున్నారు. విపక్షనేత ఎంత సమర్థుడ యితే అంతగా అధికార పక్షం ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేస్తుంది. కాంగ్రెస్‌లో ఆ లక్షణాలు కనిపించడం లేదు. అలాంటి లక్ష్యం కూడా కానరావడం లేదు. కేవలం సొంత ఎజెండాతో పోవడం వల్లనే మోడీ మరింత బలోపేతం అవుతున్నాడు. కూటమిగా ఏర్పడ్డ ఇండియా కూటమి ఓ రకంగా చెప్పాలంటే విచ్ఛిన్నం అయ్యిందనే చెప్పాలి. ఆప్ అంటే కాంగ్రెస్‌కు పడదు. కాంగ్రెస్ అంటే మమతా బెనర్జీకి పడదు. నాయకుడు అన్నవాడు విపక్షంలో ఉంటే విపక్ష పార్టీలను కలుపుకుని పోవాలి. కానీ ర అహుల్‌లో అలాంటి నాయకత్వ లక్షనాలు మచ్చుకైనా కానరావడం లేదు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు అధికారం వెలగబెట్టడం, అప్పులు చేయడం, రాష్ట్రాలను దివాళా తీయించడం అలవాటుగా చేసుకున్నాయి. కెసిఆర్, జగన్ పాలనతో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసాయి. క్రమక్రమంగా ఆయా ప్రాంతీయ పార్టీలను, వాటి నాయకులు రాష్ట్రాలను తమ సొంత ఆస్తులుగా,జాగీర్లుగా మార్చి ఏలుతున్నారు. అయితే వాటిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. దానికి స్పష్టమైన సంకేతంగా మన ఉమ్మడి ఎపి అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో కుటుంబ పెత్తనం, నేతల అహంకారం పెరిగిపోవడంతో ప్రజలు వారిని అధికారం నుంచి దూరం పెట్టారు. కర్నాటకలో ఓ వెలుగు వెలిగిన దేవెగౌడ, కుమారస్వామిల జెడీఎస్ ఇప్పుడు బిజెపికి తోకపార్టీగా మిగిలిపోయింది. ఇక మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌ను కూడా ప్రజలు ఊడ్చిపడేశారు. ఈ పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో పశ్చిమబెంగాల్లో మమత సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్, బీహార్‌లో నితీష్ సారథ్యంలోని జేడీయూలకు ఇదే గతిపట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. 2014కు ముందు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ స్థానాన్ని ఒక దశాబ్దం నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు ఆక్రమించు కున్నాయి. యూపిఎ కూటమిలోని పార్టీల అవినీతిని భూతద్దంలో చూపెట్టి రాజకీయాల్లోకి గోబెల్స్ ప్రచారంతో వచ్చిన అర్వింద్ కేజ్రీవాల్ సైతం నేడు అదే అవినీతి కేసులతో ప్రజల చేతిలో దెబ్బతిన్నాడు. ఇప్పుడు అవినీతి వ్యతిరేకత నినాదాన్ని తుడిచిపెట్టేశాడు. దేశానికి దిశా నిర్దేశం చేయగల సమర్థుడని నమ్మిన ప్రజలను కేజ్రీవాల్ మోసం చేశాడు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదాన్ని నిజం చేయాలనే మోడీ కలలు ఏమాత్రం నెరవేరడం లేదు. ఎందుకంటే ప్రజలు మోడీ విధానాల పైనా గుర్రుగా ఉన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల,నిరుద్యోగం, జిఎస్టీ వంటి సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మరోమారు కాంగ్రెస్‌కు ఊపిరి పోశారు. మోడీ సరిగా వ్యవహరించివుంటే కాంగ్రెస్‌కు ఈ అవకాశం కూడా వచ్చివుండేది కాదు. ఉత్తరాది హిందీ రాష్ట్రాల్లో బీజేపీకి కొంత అనుకూలించి అధికారంలోకి రాగలిగి నప్పటికీ బిజెపిలో భయాందోళనలను కలిగిస్తోంది. ఎందుకంటే దాదాపు పదేళ్ల తర్వాత పార్లమెంట్లో ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకుంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ను బలీయ శక్తిగా నిలిపి జాతీయ రాజకీయాల్లో తన పూర్వవైభవానికి తీసుకొని రాకున్నా బిజెపికి డేంజర్ బెల్స్ కనిపించేలా చేశాయి. అయితే ఈ పరిణామాలతో బిజెపి మేల్కోవడం లేదు. అలాగే కాంగ్రెస్ కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అవినీతి వ్యతిరేక ప్రచారంతో దూసుకువచ్చిన కేజ్రీవాల్ సైతం కొట్టుకు పోవడంతో భారత రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద అగాథం ఏర్పడింది. దేశంలో కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనే సత్తా ప్రాంతీయ పార్టీలకు లేదు. ఉమ్మడిగా పోరాడలన్న ధైర్యం కాంగ్రెస్‌లో లేదు. సామర్థ్యం ఉన్న నాయకుడు గా రాహుల్ గాంధీ రాణించడం లేదు. పెద్ద రాష్ట్రమైన యూపీలో బీఎస్పీ పూర్తిగా చతికిలపడిపోయింది, దీంతో అక్కడి దళిత, మైనార్టీలంతా కాంగ్రెస్,సమాజ్‌వాది లను అక్కున చేర్చుకున్నారు. అయితే యోగి ఆదిత్యనాథ్ పాలన బాగున్నా జాతీయస్థాయి సమస్యలు ఆయనకు కూడా మింగుడు పడడం లేదు. విపక్ష నేతగా రాహుల్ గట్టిగా నిలబడాలంటే ఆయన చుట్టూ ఉన్న కోటరీ మారాలి. మంచి విపక్షనేతగా ఎదగాలి. సమసయలపై అధ్యయనం చేయాలి. కేవలం మోడీని తిడుతూ కూర్చోకుండా ఆయా సమస్యలను ముందుకేసుకుని పోరాడాలి. ప్రజల్లో అప్పుడే రాహుల్ పట్ల నమ్మకం ఏర్పడగలదు. ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తున్న రాహుల్ గాంధీకి ఆదరణ పెరగాలంటే పోరాటాలు చేయాలి. ఎక్కడ సమస్యలు ఉన్నా పరుగెత్తాలి. సమస్యల మూలాలను పసిగట్టాలి. ప్రజలకు అండగా పోరాడాలి. పెరిగిపోతున్న అసమానత లను, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం దాసోహం అవుతున్న తీరును మరింత సమర్థవంతంగా ప్రజలకు తెలియజేస్తూ పోరాట పంథాను మార్చుకోగలగాలి. రాహుల్ ఈ సమర్థ పోరాటమే కాంగ్రెస్ పార్టీ పునాదుల్ని మరింత సుస్థిరం చేస్తుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కినా కాంగ్రెస్ పాలనా తీరులో మాత్రం మార్పు రాలేదు. రాబోయే రోజుల్లో ఉత్తరాదిలోనూ ప్రాంతీయ పార్టీల స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవ డానికి అన్ని అవకాశాలు అధికంగా ఉన్నాయి. కావాల్సిందల్లా కార్యాచరణ. ధృఢసంకల్పం మాత్రమే.ఇది తక్షణం బీజేపీకి నష్టం కలిగించకున్నా.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తన సామర్థ్యాన్ని, బలాన్ని పెంచుకో వడానికి ఉపయోగపడ్తుంది. దీన్ని అందిపుచ్చుకునే సమర్థ నాయకత్వం రాహుల్ గాంధీకి ఉందా లేదా అన్నది ఆయన చేసే పోరాటంతో మాత్రమే తెలుస్తుంది.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 19: దురాజుపల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా బుధవారం మల్టీ జోన్ 2 ఐజి శ్రీ సత్యనారాయణ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి జాతరలో పోలీసు బందోబస్తును, జాతర సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ జాతరలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, పార్కింగ్, వాహనాల మళ్లింపు, కమాండ్ కంట్రోల్స్ సెంటర్, సిబ్బంది భోజనం వసతి, సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, పోలీస్ కంట్రోల్ రూం, హెల్ప్ లైన్ సెంటర్, క్రైమ్ డైటెక్షన్ టీమ్స్, షీ టీమ్స్ ఏర్పాటు, జాతర సరళి వివిధ అంశాలను ఐజి కి వివరించారు. ఐ జి శ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్పల్లి పెద్దగట్టు జాతరను జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా విజయవంతంగా నిర్వహిస్తుందని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రక్షణ పరంగా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టంగా అన్ని ఏర్పాట్లు చేసిందని జిల్లా ఎస్పీని పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. ఐదు రోజులపాటు జరుగుతున్న ఈ జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసి దొంగతనాలు చోటు చేసుకోకుండా నివారించారు. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల జాతీయ రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ అవలేదని తెలిపారు. వాహనాల మళ్లింపు వల్ల ఎవరు అసౌకర్యానికి గురవలేదని అన్నారు. మహిళా భద్రత లో భాగంగా 50 మంది పోలీసు సిబ్బందితో షీ టీం బృందాలు ఏర్పాటు, అనుమానితులను గుర్తించడానికి ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు మంచి ఫలితానిచ్చినది అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాహనాల మళ్లింపులను, ట్రాఫిక్ పాయింట్ లను, క్యూ లైన్ లను భక్తులు, ప్రజలు, వాహనదారులు సద్వినియోగం చేసుకుని పోలీస్ వారికి సహకరించారని ధన్యవాదాలు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి జాతర నలుదిశలా పరిశీలించారు. అనంతరం దైవదర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ కమిటీ ఐజిని, ఎస్పీని సన్మానించి పెద్దగట్టు జాతర జ్ఞాపికను అందించారు. ఐజి వెంట ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, స్థానిక ఎస్సై మహేశ్వర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా జరుపుకుందాం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





మిర్యాలగూడ, యదార్థవాది, ఫిబ్రవరి 19: మహాశివరాత్రి సందర్భంగా దామరచర్ల మండలం వాడపల్లి మీనాక్షి అగస్తీశ్వర స్వామి దేవాలయంలో అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె వాడపల్లి మీనాక్షి అగస్తీశ్వర స్వామి అలయాన్ని సందర్శించారు. ప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటైన మీనాక్షి అగస్తేశ్వర స్వామి అలయానికి మహాశివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, అందువల్ల ఏర్పాటల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ముఖ్యంగా కృష్ణా నదిలో లోతట్టు ప్రాంతంలో నీరు ఉన్నందున భక్తులకు స్నానం అచరించేందుకు ఇబ్బంది అవుతుందని, అందువల్ల షవర్ బాత్ ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటి కొరత లేకుండా చూడాల్సిందిగా అమె ఆదేశించారు. అంతేకాక ఎప్పటికప్పుడు అలయ పరిసరాలు, గ్రామంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ను ఆదేశించారు. భక్తులకు అవసరమైన తాగునీటితోపాటు, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, పోలీస్ బందోబస్తు, పార్కింగ్ అన్ని సదుపాయాలు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాలని అమె చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో పరిసరాలను ,వంటగదిని, తరగతి గదులను, వాష్ రూమ్ మరుగుదొడ్లు పరిశీలించారు .అంతేకాక నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను తనిఖీ చేశారు. నెలలోపు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతేకాక దామరచర్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి పూజిత ఫర్టిలైజర్ దుకాణాన్ని అకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల దుకాణంలో యూరియా సరఫరా ఆన్లైన్ వివరాల నమోదు, తదితర వివరాలను తనిఖీ చేసి వ్యవసాయ అధికారితో మాట్లాడారు. యూరియాకు ఎలాంటి కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని, ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని అమె ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి రికార్డులను పరిశీలించారు. అంతేకాక రైతు భరోసా కింద నమోదు చేస్తున్న వివరాలను అమె పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ యోగ్యం కానీ సబ్ డివిజనల్ సర్వే నంబర్ల వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని చెప్పారు. రైతు భరోసా, ఎరువుల సరఫరా ప్రత్యేకించి యూరియా సరఫరాకు సంబంధించి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని అమె సూచించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ జవహర్లాల్ ,వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్యోతి ,అనువంశిక ధర్మకర్త సిద్దయ్య, ఎంపీడీవో ,మెడికల్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు.

## కేంద్రీయ విద్యాలయంకి అనువైన స్థలాన్ని గుర్తించాలి



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 19: కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టడానికి అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ సింధు రేణుక తో కలిసి కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టేందుకు భూమిని గుర్తించే ప్రక్రియ లో భాగంగా ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, సంబంధిత నివేదికలు తయారుచేసి వాటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ సింధూ రేణుక, తదితరులు పాల్గొన్నారు



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 19: శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారి ఐదు రోజుల జాతర లో భాగంగా నాల్గవ రోజైన బుధవారం నెలవారం చేశారు. మూడవ రోజు చంద్రపట్నం వేసి శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారికి, మాణిచ్యమ్మ దేవి వారికి కళ్యాణం జరుపగా తదుపరి నాల్గవ రోజు నెలవార పట్నం మీద శ్రీ లింగమంతుల స్వామి, చౌడేశ్వరి అమ్మవారికి సంప్రదాయ పద్ధతిలో మెంతేబోయిన వెంకన్న,మున్నా సందీప్ బోనం ఎత్తుకొన్ని చెల్లించారు. తదుపరి అమ్మవారికి నైవేద్యంను యాదవ పూజార్లు సమర్పించారు.స్వామివారికి నాలుగు రోజులుగా లక్షలాది మంది భక్తులు చెల్లించుకున్నారని వారికి దిష్టి తగలకుండా చౌడేశ్వరి అమ్మవారి ముందు జంతుపూజ చేయటంతో నెలవారీ ఘట్టం ముగిసింది. తదుపరి దేవరపెట్టెను దురాజ్ పల్లి నుండి శివ సత్తుల విన్యాసాలతో, బేరిల చప్పులత్తో, ఓలింగా నామస్మరణాలతో యాదవ పూజారులు కేసారంకు తరలించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ , యాదవ పూజార్లు, కుల పెద్దలు, దేవాలయ కమిటీ పాలకవర్గం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం రోజు రక్తదానం..పండ్ల పంపిణీ



మిర్యాలగూడ, యదార్థవాది, ఫిబ్రవరి 19: లయన్స్ క్లబ్ అఫ్ మిర్యాలగూడ అధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు రెండవ కూతురు స్నికిత పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన అనతరం తహసీల్దార్ రెండు యూనిట్ల రక్తం దానం చేశారు. బుధవారం ప్రభుత్వ అసుపత్రిలో ఉన్నటువంటి ఇన్ పేషెంట్లకు అరటి పండ్లు కమలాలు దానిమ్మ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి పుట్టినరోజుకు మనవంతుగా రక్తదానం చేస్తే ఎంతో మందికి అవసరానికి ప్రాణాన్ని నిలబెట్టిన తృప్తి కలుగుతుందని, ఇంది మనము చేయడమేకాక ఇతరులు కూడా పాలు పంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, దామరచర్ల, మాడ్గులపల్లి తహసిల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్ లాల్, సురేష్ కుమార్, ఎంఈఓ బాలాజీనాయక్, అర్ఐలు రామకృష్ణ సత్యనారాయణ సతీష్, లయన్స్ క్లబ్ అఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య ట్రెజరర్ బియం.నాయుడు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు పరమేష్, భాస్కర క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి, ప్రభుత్వ ప్రాంతీయ అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమరథ్, డాక్టర్ల బృందం, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు పైలట్ ప్రాజెక్టుగా తోటపల్లి



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 19: ఎలక్షన్ల ముందు పొన్నం ప్రభాకర్ ప్రచారంలో భాగంగా తోటపల్లి గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీ ఓట్లు అందించినట్లయితే హుస్నాబాద్ నియోజకవర్గంలో తోటపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా రూపు దిద్దుతానని ఇచ్చిన మాట ప్రకారం తోటపల్లి గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ళకు పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా అవకాశం కల్పించినందున వారికి తోటపల్లి గ్రామ ప్రజలందరూ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో గల తోటపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం తోటపల్లి గ్రామాన్ని పైలట్ గ్రామంగా తీసుకొని దాదాపు 120 ఇందిరమ్మ ఇండ్లను స్థానిక ఎమ్మెల్యే, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరి చేశారు ఈ సందర్భంగా గత కొన్ని ఏండ్లు గా సొంత ఇంటి నిర్మాణం కోసం నిరీక్షించిన పేద ప్రజల సొంతింటి కలలకు బుధవారం శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా లబ్ధిదారులు ఐదు ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గు పోసి పనుల ప్రారంభించారు.బలహీన వర్గాల కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వంనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్గానికి పైలెట్ గ్రామంగా సహకరించిన బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల పార్టీగా ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదింటికల నెరవేరేలా వారి యొక్క పథకాలు ఉంటాయని ప్రతి పేదవారికి ఇండ్లు కేటాయించడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. అలాగే సహకరించిన హుస్నాబాద్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు తోటపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తోటపల్లి గ్రామ ప్రజల తరపున వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, గ్రామ శాఖ అధ్యక్షుడు పంపరి సంపత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దగ్గ రామారావు,పోలు నరసయ్య,లోకిని యాదగిరి,పంపరి వసంత ,పోసవేణి రాధిక ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: తెలంగాణలో దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. కేసీఆర్‌పాలనను మరపించేలా పాలన సాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈమేరకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. అయితే ఇంకా చాలా హామీలు మిగిలే ఉన్నాయి. అమలు చేసినవాటికన్నా పెండింగ్‌లో ఉన్నవే ఎక్కువగా ఉన్నాయి. దీంతో హస్తం పార్టీకి ఆశించిన మైలేజీ రావడం లేదు. వాస్తవానికి రుణమాఫీ, కొత్త రేషన్‌కార్డుల జారీతో మంచి మైలేజీ వస్తుందని హస్తం నేతలు భావించారు. కానీ, ప్రచారంలో పార్టీ నేతలే వెనుకబడుతున్నారు. అంతర్గత కుమ్ములాటలు, అలకల కారణంగా చేసిన పని చెప్పుకోలేకపోతున్నామని హస్తం నేతలు భావిస్తున్నారు. కలిసి కట్టుగా ప్రభుత్వ చేసే పనులను ప్రజలకు చెప్పాలని పెద్దలు కోరుతున్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఇదే పనిచేస్తున్నారు. అయినా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో నేతలు విఫలం అవుతున్నారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్‌పై విపక్షాలు బలంగా వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ అనేక వియాల్లో కాంగ్రెస్ పాలనను తప్పు పడుతున్నాయి. హామీలు అమలు చేయలేదని ఎత్తి చూపుతున్నాయి.సీఎంఢిల్లీ నెలనెలా ఢిల్లీకి వెళ్లడాన్ని హైలెట్ చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్న భావనలోనే ఉంటున్నారు. ప్రతిపక్షాల సోషల్ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో హస్తం పార్టీ సోషల్ మీడియా విఫలమవుతోంది. మరోవైపు పథకాలను కూడా సోషల్ మీడియా

చేసుకోవడంలో విఫలమయ్యారు. దీనికి ప్రధాన కారణం నాయకత్వ లోపం, వ్యూహాత్మక తప్పిదం. ఉచిత ప్రయాణంతో నెలకు సుమారు రూ.3 కోట్ల రూపాయలు మహిళలకు మిగులుతున్నాయి. దీనిని ప్రచారం చేసుకోవడం లేదు. క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం లేదు. ఇక రుణమాఫీతో రైతులకు లక్షల మంది రైతులకు కోట్ల రూపాయల లబ్ధి కలిగింది. కానీ దీనిని కూడా సరిగా ప్రచారం చేసుకోలేకపోయింది. రూ.500 సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కారణంగా కూడా పేద, మధ్య తరగతి ప్రజలకు భారీగా లబ్ధి కలుగుతోంది. దీనిని లెక్కలతో సహా వివరించడంలో పాలకులు విఫలమవుతున్నారు. ఈ కారణంగా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిపోయింది.ఇదిలా ఉంటే టీపీసీసీ రాష్ట్రంలో క్యాడర్‌ను యాక్టివ్ చేయడంలో విఫలమవుతోంది. బీఆర్ఎస్ ఏ కార్యక్రమం చేసిన క్షేత్రస్థాయిలో సంబురాలు నిర్వహించేది. ఇప్పటికీ ప్రతిపక్షంగా కూడా అదే చేస్తోంది. కానీ, కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఎమ్మెల్యేలు, టీపీసీసీ కూడా ఈమేరకు యాక్టివ్ చేయడం లేదు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం కూడా క్యాడర్‌లో నిస్తేజానికి కారణం. మరోవైపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం కారణంగా కూడా కేడర్ యాక్టివ్‌గా లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా టీపీసీసీ చీఫ్, సీఎం మైలేజీ రావడంలో ఎక్కడ లోపం జరుగుతుందో గుర్తిస్తారా లేదా అన్నది తదుపరి చర్యలతోనే తెలుస్తుంది.

కార్యక్రమం ప్రారంభమైంది. సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, మృత్సంగ్రహణం, యాగశాల ప్రవేశం, అఖండ దీప ప్రజ్వలన, అంకురార్పణ, ద్వార తోరణం ధ్వజ కుంభారాధన, అంకురార్పణ హోమం జరుగుతుంది. ఐదు రోజుల పాటు వానమామలై మఠం పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 మంది ఋత్విక్కులతో పంచకుండాత్మక యాగం జరుగుతుంది. కాగా 23వ తేదీ వరకు ఆలయంలో భక్తులచే జరిపే సుదర్శన నరసింహ హోమం రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి స్వర్ణ విమాన గోపురానికి మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురం పనులు యాదాద్రిలో పూర్తి కావొచ్చాయి. ఈ సంప్రోక్షణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 23న ఉదయం 11.54 గంటలకు సుదర్శన లక్ష్మీ నారసింహ దివ్య స్వర్ణ విమాన గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్ఠామహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని వానమామలై మఠం 31వ పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. కాగా గోపురానికి బంగారం తాపడం అమర్చే పనులు పూర్తి అయ్యాయి. తాపడం అమర్చే పనులకు మొత్తం 60 కిలోలకు పైగా బంగారాన్ని వినియోగించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించండి

## ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్





పెగడపల్లి / గొల్లపల్లి / వెల్కటూర్ (ధర్మపురి ప్రతినిధి), యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఊట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టబద్రులను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రంలోని వైష్య భవన్ లో, వెల్కటూర్ మండల కేంద్రంలోని విఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో, పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామంలో పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టబద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి.నరేందర్ రెడ్డికి ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సంధర్భంగా కోరారు. ఈ సంధర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి మన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని, నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ధర్మపురి నియోజకవర్గ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి 2 వ నెంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోపే సీఎం రేవంత్ రెడ్డి దాదాపు 56 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారని, గత 10 సంవత్సరాల్లో బి.అర్.ఎస్ ప్రభుత్వ పాలకులు ఒక్క ఉద్యోగం కూడా నిరుద్యోగులకు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండే ప్రభుత్వమని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇంటింటికి గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఈ నెల 21 న ధర్మపురిలో నిర్వహించే శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచార సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ గెలుపుకొరకు ఎలా అయితే కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, తాటిపర్తి శైలేందర్ రెడ్డి, బుర్ర రాములు గౌడ్, మాజీ సర్పంచులు తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, తాటిపర్తి శోభారాణి, మద్దెల సుధీర్, మాజీ ఉప సర్పంచులు తాటిపర్తి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కడారి తిరుపతి, ఇప్ప మహిపాల్ రెడ్డి, చెట్ల కిషన్, మందపల్లి అంజయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

## 4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు

## సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు



వనపర్తి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళు లో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోడ్చేశారు. అయితే నాలు గువేల్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు అగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజమాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

## భర్తకు సేవ చేయాల్సి వస్తుందని...

# అల్లుడితో కలిసి హత్య చేసిన భార్య

**సహజ మరణంగా చిత్రీకరణ.. మృతదేహంపై గుర్తులతో అనుమానం**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: కొందరు చిన్నచిన్న కారణాలు తమకు ఇబ్బందులు కలుగుతాయనే భావనతో హత్యలకు పాల్పడి కటకటాలపాలవుతున్నారు... భర్త కష్ట కాలంలో ఉన్నప్పుడు అతనికి తోడుగా ఉండాల్సిన భార్య అతనికి సేవ చేయాల్సి వస్తుంది అని.. అల్లునితో కలసి హత్య చేసింది. వివరాల్లోకి వెళ్తే.. పైగా దీనిని సహజ మరణంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. కానీ అతని మెడపై కమిలిపోయిన గాయాలు ఉండటంతో.. మృతుడి సోదరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. కాగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట (మం) బాచారం గ్రామానికి చెందిన కర్రెల ఆశయ్య (45), శివ్వమ్మలకు కూతురు లావణ్య, కొడుకు శివకుమార్ ఉన్నారు. కాగా వీరికి ఉన్న ఎకరన్నర అసైన్డ్ భూమిలో పంటలు పండకపోవడంతో, హైదరాబాద్ నగరానికి కూలీలుగా వలస వెళ్లారు. కాగా రోడ్డు ప్రమాదంలో కొడుకు చనిపోవడంతో తిరిగి మళ్లీ వారి స్వగ్రామానికి వచ్చారు. కూతురు లావణ్యను జూకల్‌కు చెందిన రమేశ్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చారు. కాగా ఆశయ్య గ్రామంలోనే పశువులు కాస్తు ఉండేవాడు.. కాగా ఇటీవల వారికి ఉన్న పోలంలో బోరు వేసి, ఆ భూమిని వ్యవసాయనికి ఉపయోగంగా మార్చారు.. అయితే శని వారం పొలం పనులకు వెళ్లిన ఆశయ్య.. పొలం గట్టు పై నుంచి జారిపడగా, అతనికి తుంటి ఎముక విరిగింది..దీనితో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆశయ్యకు శస్త్ర చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. ఇంటికెళ్లిన తర్వాత వైద్య ఖర్చులు ఎలా భరించాలి అనుకున్నారో, అవిటితనంతో కుటుంబానికి భారమవుతాడని భావించారో, లేక రైతు బీమా కోసం ఆశ పడ్డారో తెలియదు కానీ అల్లుడు రమేష్‌తో కలిసి, శివ్వమ్మ నిద్రలో ఉన్న భర్త ఆశయ్య మెడకు తువ్వాలతో ఉరేసి హత్య చేసింది. పొద్దున లేవగానే ఆశయ్యది సహజ మరణంగా చిత్రీకరించారు. అయితే సోమవారం సాయంత్రం అంతిమయాత్ర జరుగుతుండగా ఆశయ్య మృతదేహాన్ని దింపుడు కల్లం వద్ద ఆపారు. ఆ సమయంలో మెడపై ఉన్న గుర్తులు చూసి మృతుడి సోదరికి అనుమానం వచ్చింది. దీంతో పోలీసులకు సమాచార మిచ్చారు. అక్కడకు చేరుకున్న పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ శవాన్ని స్వాధీనం చేసుకొని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరి గంగమణి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# 22 నుంచి 24 వరకు కడపలో ప్రాజెక్టుల మహాసభలు

**కరపత్రం విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం**

అనంతపురం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీటి సాధనకై ఫిబ్రవరి 22 నుండి 24 వరకు కడప నగరంలో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రాజెక్టులు మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘాల అధ్వర్యంలో బుధవారం పుట్లూరు మండల అరకటివేముల గ్రామంలో ప్రాజెక్టుల మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ, కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ శాశ్వతవిముక్తికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పంట కాలువలకు పూర్తిగా నిధులు నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం, నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామ పట్టణానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు, సాధించాలన్న లక్ష్యంతో మరో మారు ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు కడపలో జరుగు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలని కరువు సీమకు కృష్ణ జలాలే ఏకైక శరణ్యమని గతంలోనే రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేశాయని ఆ పోరాటాల ఫలితంగా హంద్రీనీవా, గాలేరు, నగరి, ప్రాజెక్టులను తీసుకొని వచ్చారని కానీ నేటికీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్రంలో రాయలసీమ పేరు చెప్పి అన్ని ప్రాజెక్టుల ను పూర్తి చేస్తున్నామన్నారు గాని రాయలసీమలో ఉండే ఎండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. వరుస కరువుతో ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు పండక అప్పులు ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావుల, వలసలకు అనంతపురం జిల్లా నిలయమైనదన్నారు..

# తాళం వేసిన ఇండ్లే టార్గెట్

## రూ.11 లక్షల విలువ గల సొత్తు రికవరీ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగ మిట్టపల్లి లక్ష్మణ్‌ను మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం మెటపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన మిట్టపల్లి లక్ష్మణ్ అలియాస్ రవి అలియాస్ విజయ్(28) అను అతను నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాలో దొంగతనాలకు పాల్పడ్డాడు. వివిధ పోలీస్ స్టేషన్స్ పరిధిలో ఇప్పటి వరకు 40 కేసులు నమోదవగా పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు. గత కొంతకాలంగా మెటపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసిన ఇళ్లలో వరుసగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో మల్లాపూర్ ఎస్ఐ రాజు అధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం ముత్యంపేట నిజాం చెక్కర ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ పై వస్తున్న అనుమానాస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలింది. నిందితుడిని అరెస్టు చేసి రూ.11 లక్షల విలువగల 103 గ్రాముల బంగారం 125.3 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. దొంగను చాకచక్యంగా పట్టుకొని సొత్తును రికవరీ చేసిన మల్లాపూర్ ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ రాములు అభినందించారు.

## కేసీఆర్ అధ్యక్షతన కీలక సమావేశం

## పార్టీ రజతోత్సవాలపై చర్చ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ కీలక సమావేశం జరుగుతోంది. 2001 ఏప్రిల్ 27న ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తెలంగాణభవన్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెలాఖరులో బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ నాయకత్వం మొదట నిర్ణయించింది. అయితే బహిరంగ సభను ఈ నెలలో నిర్వహించడం కన్నా.. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు నిర్వహిస్తే బాగుంటందాన్న అంశంపై చర్చించారు. అధ్యక్ష ఎన్నిక నాటికి పార్టీ సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా పార్టీ ప్రధాన కమిటీలు, అనుబంధ కమిటీల ఎన్నికల ని ర్వహణ, సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో అధ్యక్ష ఎన్నిక నిర్వహణ తదితర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణ, అనుసరించే వ్యూహంపై పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

బొబ్బిలి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలో స్థానిక పాకివీధి పక్కనున్న ఖాళీ స్థలంలో పారిశుద్ధ్య కార్మికులు వేసిన పాకలను మున్సిపల్, రెవెన్యూ, పోలీసులు తొలగించారు. పాకివీధి పక్కనున్న ఖాళీ స్థలంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇస్తామని అరిగంగయ్య చైర్మన్ గా ఉన్న సమయంలో పారిశుద్ధ్య కార్మికులతో డబ్బులు కట్టించుకున్నారు. డబ్బులు కట్టించుకున్నప్పటికి పట్టాలు ఇవ్వకపోవడంతో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆందోళన చేస్తున్నప్పటికి ఇవ్వకపోవడంతో కార్మికులు ఖాళీ స్థలాన్ని అక్రమించి పాకలు వేశారు. ఇదే స్థలంలో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడంతో కార్మికులు అడ్డుకున్నారు. మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు పోలీసులు సమక్షంలో జేసీబీతో పాకలను తొలగించారు. పారిశుద్ధ్య కార్మికులు విధులకు వెళ్లిన తర్వాత పాకలను తొలగించడంతో కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ మగవారు లేని సమయంలో పాకలను తొలగించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. పాకలు తొలగింపును అడ్డుకునే ప్రయత్నం మహిళలు చేసినప్పటికీ పోలీసులు భారీగా చేరుకోవడంతో మహిళలను పక్కకు నెట్టి పాకలను తొలగించారు. విధులు బహిష్కరించిన పారిశుద్ధ్య కార్మికులు: పాకలు తొలగించడం తో పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించి పాకాల వద్దకు చేరుకున్నారు. అధికారులు, పోలీసులు తొలగించిన పాకలను మరల నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. ఖాళీ స్థలంలో పట్టాలు ఇవ్వకపోతే సమ్మె చేస్తామని పారిశుద్ధ్య కార్మికులు హెచ్చరిస్తున్నారు.

## కాశ్మీర్‌పై మరోమారు పాక్ అక్కసు ధీటుగా తిప్పికొట్టిన భారత్

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: ఫిబ్రవరి19 : అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు ఓ దురలవాటుగా మారింది. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెళ్లుమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దానికి బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ వాటికి దీటుగా బదులిచ్చారు. 'ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు' అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. కొన్నినెలల క్రితం జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. 'కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది' అని సోదాహరణంగా పాక్‌కు మొట్టికాయలు వేశారు. కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్‌కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.



పెట్టుబడి, మార్కెట్లు చోదకంగా నడిచే అమెరికన్ ఆర్థిక వ్యవస్థపై, ఒక మందు చూపుతున్న ప్రభావం చాలా ఆసక్తికరంగా ఉంది. ఆ మందు పేరు ఓజెంపిక్. అలాగే, ఓజెంపిక్‌తో పోటీ పడుతున్న విగవి, మొంజారో లాంటి మందులు కూడా. ఇవి డయాబెటిస్‌కు, స్థూలకాయానికి వాడే మందులు. ఈ మందులు అమెరికన్ సంపన్న వర్గాల జీవనశైలులను, వినియోగ ధోరణులను కూడా మార్చేస్తున్నాయి. అమెరికన్ పరిశ్రమలను కూడా ప్రభావితం చేస్తున్నాయట. ఇది ఓజెంపిక్ ఎకానమీ అట. జి.ఎల్.పి 1 అగోనిస్టులు అనే రసాయన నామంతో పిలవబడే ఈ మందుల మార్కెట్ 2024లో నాలుగు లక్షల కోట్ల రూపాయలు ఉంటుందని, 2032 కల్లా అది పదింతలు అవుతుందని లెక్కలు వేస్తున్నారు. ఇది వ్యక్తుల జీవితాలనే కాక, మొత్తం అమెరికన్ పరిశ్రమలన్నింటినీ ప్రభావితం చేస్తుందని ఒక అంచనా.

జి.ఎల్.పి 1 అంటే..: జి.ఎల్.పి 1 (గ్లూకగాన్ లైక్ పెప్టైడ్ 1, అనేది రసాయన నామం)ను 1980లో కనుగొన్నారు. ఇదొక హార్మోను. మానవ శరీరంలో, షుగర్‌ను నియంత్రించే మరో రెండు హార్మోన్లు- ఇన్సులిన్, గ్లూకగాన్-లపై జి.ఎల్.పి 1 ప్రభావం చూపుతుందని కనుగొన్నారు. అయితే ఈ జి.ఎల్.పి 1 హార్మోను శరీరంలో స్రవించిన వెనువెంటనే, చురుకుదనం కోల్పోవడం వల్లా, మందుగా ఉపయోగపడలేదు. చురుకుగా, స్థిరంగా కొంత కాలం పని చేయాలంటే, రసాయనికంగా వీటిలో కొన్ని మార్పులు చేర్పులు చేయాలి. అట్లా చేస్తే తయారైన మందులే జి.ఎల్.పి 1 అగోనిస్టులు. ఇవి షుగర్ వైద్యం మీద, ఒబెసిటీ వైద్యం మీద ఎంతగానో ప్రభావం చూపాయి. ఈ పరిశోధనా క్రమాలలో 2017లో, నోవా నాడేస్క్ కంపెనీ, సెమాగ్లుటైడ్ లేదా ఓజెంపిక్ అనే మందును ఆవిష్కరించింది. ఇలై లిల్లి అనే కంపెనీ కూడా ఇటువంటి మందులనే ఆవిష్కరించింది. వీటి క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొన్నవారు 16 నెలల సమయంలో, 17-22 శాతం బరువు తగ్గారు. ఈ మందులలో కొన్ని స్థూలకాయానికి వాడుకోవచ్చునే అనుమతులు 2023లో లభించాయి.

లాంటి జబ్బులకు, అల్జీమర్స్‌కు, ఈ మందులు పనిచేస్తాయని ఈ పరిశోధనలు తేల్చాయి. శాస్త్రవేత్తల పట్టు విడువని కృషి, ముందు చూపు వల్ల వీటి ఆవిష్కరణ సాధ్యమైంది. ఫిజియాలజీలో, బయో కెమిస్ట్రీలో జరిగే దీర్ఘకాలిక పరిశోధనలు మందుల తయారీలో చాలా ప్రభావవంతంగా ఉంటున్నాయి. జి.ఎల్.పి1 పై పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలకు అనేక అవార్డులు వచ్చాయి. 2017లో హెరింగ్టన్ అవార్డు, కెనడా గైర్డనర్ ఇంటర్నేషనల్ ప్రైజ్, 2023లో మణి ఎల్ బౌమిక్ పేరున ఉండే బ్రేక్ త్రూ అవార్డు (2.16 కోట్ల రూపాయలు) వచ్చాయి. మొదటి నుంచి చూస్తే ఈ పరిశోధనలలో-స్వెత్‌లానా మాజ్ సవ్, డేనియల్ డ్రకర్, జెన్స్ జుల్ హెూల్స్, లోటే జెరే నుడ్ సన్, రిచర్డ్ డి మార్చ్-లాంటి శాస్త్రవేత్తలు ముఖ్య పాత్ర వహించారు. అయితే వీరికి వచ్చిన గుర్తింపుల విషయంలో ఒక వివక్ష కూడా బయటపడింది.

మహిళా సైంటిస్టుపై వివక్ష: 1980లలో జి.ఎల్.పి1 పైన జరిగిన తొట్ట తొలి పరిశోధనలలో పాల్గొన్నది, స్వెత్‌లానా మాజ్ సవ్ అనే ప్రతిభావంతురాలైన యుగోస్లేవియన్ మహిళా శాస్త్రవేత్త. బెల్‌గ్రేడ్ యూనివర్సిటీలో, ఫిజికల్ కెమిస్ట్రీలో మాస్టర్స్, అమెరికాలోని రాక్ ఫెల్లర్ యూనివర్సిటీలో బయో కెమిస్ట్రీలో పి.హెచ్.డి చేయడానికి 1972లో ఆమె అమెరికాకు వచ్చింది. ఆ తర్వాత పెప్టైడ్ విశ్లేషణలపై ఆమె మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లో పరిశోధనలు చేసింది. అక్కడే క్రియాశీల జి.ఎల్.పి 1ను ఆమె కనుగొని నిర్ధారించింది. ఆమె ఆవిష్కరణల ఆధారంగానే, మొట్టమొదటి జి.ఎల్.పి 1 మందు తయారై, మార్కెట్లోకి వచ్చింది. అయితే ఆమె పోషించిన కీలక పాత్ర విస్మరణకు గురైంది. అవార్డులలో, పత్రికలలో ఈ పరిశోధనా ప్రస్తావనలు వచ్చినప్పుడు ఆమెను పక్కన పెట్టారు. సైన్సు అధికార పీఠాలలో బైఠాయించి ఉన్న వారికే, మామూలుగా గుర్తింపులు కూడా వస్తాయి. ముఖ్యంగా మగవారికి వస్తాయి. అంతగా ప్రాచుర్యంలో లేని వారు, ముఖ్యంగా మహిళా శాస్త్రవేత్తలు, ప్రతిభ ప్రదర్శించినా, గుర్తింపులకు నోచుకోరు. మాజ్ సవ్ తన గురించి తాను పది మందిలో ప్రచారం చేసుకొనేది కాదు. అయితే ఆమె అభిమానులు, స్నేహితులు ఆమె తరఫున గొంతు విప్పారు. న్యూయార్క్ టైమ్స్ జి.ఎల్.పి 1 పై ప్రచురించిన ఒక వ్యాసంలో ఆమె ప్రస్తావన లేదు. నేచర్ పత్రిక, జోయల్ హబెనర్ అనే శాస్త్రవేత్త పేరును మాత్రమే పేటెంట్ పత్రాలలో పొందుపరిచింది. రెండేళ్ల తర్వాత పేటెంట్లు వచ్చాయి. అందులో ఆమె పేరును సమాన హెూదాగల సహ ఆవిష్కర్తగా, న్యాయంగా జోడించడానికి ఆమె ఏళ్ల తరబడి న్యాయ పోరాటం చేయాల్సి వచ్చింది. జి.ఎల్.పి అంశంలోనే, మరో రెండు కొత్త పేటెంట్లకు ఇదే సంస్థ అప్లై చేసుకున్నది. మళ్లీ మామూలే. మాజ్ సవ్ పేరు లేదు. చివరకు చాలా ఏళ్ల పోరాటం తర్వాత 2004లో, 2006లో ఆవిష్కర్తగా మాజ్ సవ్ పేరును రెండు పేటెంట్లలోనూ చేర్చాల్సి వచ్చింది. చిట్టచివరికి 2024లో మాజ్‌సవ్‌కు 'లాస్కర్ డిబకే' క్లినికల్ మెడికల్ రీసెర్చ్ అవార్డు దక్కింది. నుడ్ సన్, హబెనర్‌లతో కలసి ఆమె ఈ అవార్డును పంచుకున్నది. "స్థూలకాయానికి సంబబంధించిన వైద్యాన్ని విప్లవాత్మకంగా మార్చివేసిన జి.ఎల్.పి 1 మందుల ఆవిష్కరణకు, అభివృద్ధికి గాను" ఈ అవార్డును ఇస్తున్నట్టుగా ప్రకటించారు.

తరువాత ఏం జరగనున్నది?: ఈ ఔషధాలు, ఒక్క స్థూలకాయ వైద్యానికే పరిమితం కాలేదు. వివిధ రూపాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ మందులు గుండెపోటుకు, పక్షవాతానికి, మూత్రపిండాల జబ్బులకు కూడా పని చేస్తాయని క్లినికల్ ట్రయల్స్ చెబుతున్నాయి. కొన్ని రకాల జి.ఎల్.పి 1 మందులు అల్జీమర్స్, పార్కిన్‌సన్ వ్యాధులలో తోడ్పడతాయంటున్నారు. అలాగే డీఅడిక్షన్ వైద్యంలో కూడా. ఒక పక్కన ఈ మందులకు డిమాండ్లు పెరుగుతున్నా, అవి అందరికీ అందుబాటులో ఉండే పరిస్థితి లేదు. ఈ మందులు వాడితే ఒక మనిషికి సంవత్సరానికి 8.6 లక్షల రూపాయల ఖర్చు వస్తుంది. అమెరికా జనాభాలో కూడా 1.7 శాతం మందికి మాత్రమే ఈ ప్రిస్క్రిప్షన్లు రాశారు. వీటికి, చాలా సందర్భాలలో ఇన్సూరెన్స్ లేదు. అంటే ఈ మందుల్ని చాలా కాలం స్థిరంగా వాడాలంటే, ఖర్చు రీత్యా వీలు కాకపోవచ్చు. జనరిక్ మందులుగా ఇవి ఉత్పత్తి అవుతాయనే ఆశలు ఉన్నాయి. కానీ మేధో సంపత్తి హక్కుల అడ్డు ఉంది. ఈ నేపథ్యంలో భారతదేశంలో కూడా నూతన జి.ఎల్.పి 1 ఔషధాల ప్రవేశం సమీప భవిష్యత్తులోనే జరగనున్నది.

## కమాన్ పూర్ లో చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలు

కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: కమాన్ పూర్ మండల కేంద్రం లో చత్రపతి శివాజీ యువసేన అద్వర్యం లో చత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వక్తలు ఛత్రపతి శివాజీ దేశానికి, ధర్మం కోసం చేసిన వీరోచిత సాహసాలను వారి పుట్టిన రోజు సందర్భంగా వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు జంగపెల్లి శ్రీనివాస్, సతీష్, గన్నవరపు రవి,బొంగొని శ్రీనివాస్, బిళ్ళ అంజి , అనుదిప్, బీసీ సంఘం నాయకులు నల్లవెల్లి శంకర్, బీజేపీ నాయకులు మాచ్చగిరి రాము, జంగపెల్లి అజయ్, సారయ్య, మల్లరపు అరుణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు సత్యనారాయణ , పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కుక్క రవి, బి అర్ ఎస్ నాయకులు నిలం శ్రీనివాస్, గుర్రం లక్మిమల్లు , రాజు, నాయకులు కార్యకర్తలు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.



# మిర్చి రైతుకు నష్టాల ఘాటు!



గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: దాదాపు ఆరేళ్ల తరువాత మిర్చి రైతులు మళ్లీ సంక్షోభంలో చిక్కుకున్నారు. 2018 నుంచి 2024 వరకు ఆశాజనకంగా ఉన్న ధరలు ఈ ఏడాది గణనీయంగా తగ్గాయి. దీంతో రైతులకు ఎకరాకు సగటున రూ.50 నుంచి రూ.లక్ష వరకు నష్టాలు వస్తున్నాయి. మిర్చి సాగులో ఎన్ని కష్టాలు ఎదురైనా మంచి ధరలు వస్తాయన్న ఆశతో ఈ ఏడాది కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాల్లోసాగు చేయగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. గతేడాది పండిన పంట కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉండటం, కొత్త పంటకు ఎగుమతులకు ఆర్డర్లు లేకపోవడంతో ధరల పతనం ప్రారంభమైనట్లు వ్యాపారులు చెబుతు న్నారు. ఇప్పటికి కోల్డ్ స్టోరేజిల్లో 15 లక్షల బస్తాలు నిల్వ ఉన్నాయి. ఎకరాకు రూ.లక్షన్నర నుంచి రూ.రెండు లక్షల వరకు పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. సగటున 15 నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని ఆశించగా ఈ ఏడాది ఇప్పటి వరకు 12 నుంచి 14 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. గతేడాది ఫిబ్రవరిలో క్వింటాళ్ రూ.18 నుంచి రూ.20 వేల వరకు పలికిన ధర ఈ ఏడాది రూ.8 వేలకు నుంచి రూ.13 వేలకు మించడం లేదు. గత ఐదేళ్ల కాలంలో క్వింటాళ్ గరిష్టంగా రూ.27 వేల వరకు వెళ్లడంతో రైతులు ఎంత ఇబ్బంది అయినా ధరలు వస్తాయన్న భావనతో మిర్చి సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ధరలు సగానికి పడిపోగా ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పందించలేదు. తొలుత నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు ఇటీవల సిఎం చంద్రబాబుకు లేఖ రాశారు. స్పందించిన సిఎం కేంద్రానికి లేఖ రాసినా స్పందన లేదు. మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద రైతులను ఎలా ఆదుకోవాలనో అధ్యయనం చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారని ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. మిర్చి రైతులను కలుసుకునేందుకు మాజీ సిఎం వైఎస్ జగన్ మంగళవారం గుంటూరు వస్తున్నారనే సమాచారంతో రాష్ట్ర ప్రభుత్వంలో మళ్లీ కదలిక వచ్చింది. గురువారం ఢిల్లీ వెళ్తనున్న సిఎం చంద్రబాబు కేంద్ర మంత్రులను కలిసి మిర్చి రైతుల సమస్యలపై చర్చిస్తారని అధికారవర్గాలు తెలిపాయి. చైనాకు ఆర్డర్లు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత ప్రకటించారు. ఈనెలాఖకు ధరలు పెరిగే అవకాశం ఉందని ధరలు పెరగకపోతే మార్కెట్ ఇంర్ వెన్షన్ పథకం అమలు చేయాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కీలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండించిన సరుకు అంతా ఎటుపోతుందోనని రైతులు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం మిర్చి యార్డుకు 1,42,406 బస్తాలు వచ్చాయి. పాత నిల్వలతో కలిపి 1,39,408 బస్తాలు కొనుగోలు చేశారు. ఇంకా 71,319 బస్తాలు నిల్వ ఉన్నాయి. పంటను ఇటు అమ్ముకోలేక%% అటు గిడ్డంగుల్లో దాచుకునే ఖాళీ లేక రైతులు దిగాలు పడిపోతున్నారు. తక్షణం క్వింటాళ్‌కు రూ.15 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద కొనాలని రైతులు కోరుతున్నారు.

# శాకాంబరి



చిట్టి రామయ్య కమ్యూనిటీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుగుతోంది. విద్యార్థులంతా ఈ సమ్మేళనం వినూత్నంగా రూపొందించారు. తాము ఆ పాఠశాలలో ఉండగా బయట ఏయే తినుబండారాలు అమ్మేవారో అవి తెప్పించుకున్నారు. ఆనాడు బోధించిన అధ్యాపకుల హావభావాలు, వాళ్ళు చెప్పిన తీరు తమను ఎలా ఆకట్టుకున్నది టీచర్ల ముందు చేసి చూపారు. ఇలా రకరకాల అంశాలతో పది ఈవెంట్లుగా కార్యక్రమాన్ని రూపొందించారు. చివరిగా ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమం మొదలైంది. ఒక్కొక్కరిని వేదికమీదికి ఆహ్వానించి చిట్టి రామయ్యతో శాలువా కప్పి, మెమెంటో, నగదు, బంగారు ఉంగరం బహుకరించారు. చివరగా చిట్టి రామయ్య పంతులుని, వారి భార్య దుర్గాదేవిని సన్మానించారు.విద్యార్థులందరి తరపున హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న లక్ష్మణ రావు సన్మాన పత్రం చదివారు. 'ఇప్పుడు ఈ శుభ సమయంలో చిట్టి రామయ్య , దుర్గాదేవి గార్ల విశిష్టత చెప్పటం మా ప్రధాన కర్తవ్యం. నాడు మాలో చాలామందికి తినడానికి సరైన ఆహారం లేని రోజులు. కడు బీద కుటుంబాలు మావి. కూలి పనికి వెళ్తే పూట కూలీ కూడా పుట్టని రోజులు. ఎలాగోలాగ చదువొస్తే చాలు ఏ ఉద్యోగమన్నా రాకపోదా అని ఇక్కడ చేరాం. మాలో చాలా మంది ఎర్రకారం, ఉల్లిపాయ ఉన్న డబ్బా భోజనంగా తెచ్చుకొనేవారం. కూరలు, పండ్లు మా ఊహకు కూడా అందని ఆహారాలు. అలాంటి టిఫిన్ డబ్బాలను చెక్ చేసి, భోజనం అయ్యాక, ఖాళీ అయిన డబ్బాలలో రోజుకొక ఆకుకూర, వంట సామానులు పెట్టే వారు దుర్గాదేవి. అలా మా ఇళ్లలో ఆకు కూరల భోజనం చేయటం ప్రారంభమైంది. రోజుకొకటి చొప్పున ఆవిడ ఇవ్వటం, మేము తినటం వలన మా ఆరోగ్యం, జీర్ణశక్తి అన్నీ మెరుగయ్యాయి. పాఠశాల వదిలి కళాశాలకు వెళ్లినా మా ఆహారంలో ఆకుకూరలు ప్రధాన భాగమయ్యాయి' అని ముగించాడు లక్ష్మణ రావు. తన చిరు ఉపకారం వారికింతలా మేలు చేసినందుకు, దాన్ని ఇప్పటికీ గుర్తుపెట్టుకుని చెప్పినందుకు దుర్గాదేవి చాలా ఆనందపడ్డారు. అప్పుడు ఉన్నపళంగా పూర్వవిద్యార్థులంతా దుర్గాదేవిని 'శాకాంబరి' 'శాకాంబరి' అంటూ గట్టిగా పిలిచారు. ఆ సమయంలో సభలోని వారంతా కూడా అలానే పిలిచారు. చేసిన సాయం చిన్నదైనా దాన్ని ఇంతలా గుర్తుపెట్టుకున్న పూర్వ విద్యార్థుల బృందాన్ని చిట్టిరామయ్య తడిబారిన కన్నులతో గట్టిగా ఆలింగనం చేసుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపిద్దాం: కొయ్యడ సృజన్ కుమార్



రామడుగు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యాడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. రామడుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సృజన్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ మెదక్ అదిలాబాద్ నిజామాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని వారి గెలుపు కోసం పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తలు పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించాలని వారన్నారు.నరేందర్ రెడ్డి లక్షలాదిమంది విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించారని వారన్నారు. రాజకీయ నిరుద్యోగులను కాకుండా విద్యారంగంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి నిరుద్యోగుల బాధలు తెలిసిన స్థానికంగా ఉండే అభ్యర్థులను పట్టభద్రులు ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నరేందర్ రెడ్డిని గెలిపించాలని సృజన్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గుడిసెల తిరుపతి గౌడ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్ నాయకులు మల్లేశం నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు. అసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు చూడాలన్నారు. ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు. చిన్నపిల్లలకు ఇచ్చినటువంటి వ్యాధి నిరోధక టీకాలు 100% ఉండాలని తెలియజేశారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు, ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని అదేశించినారు. ఎన్ సి డి,డయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని తెలియజేసినారు. పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. 104,108, సేవలు ప్రజలకు అందుబాటులో తెలియజేశారు. త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు. కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, డయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు. ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు. ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోస్ చేయాలని ఆదేశించినారు. ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు. 24 లి 7 ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండాలని, అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించినారు, కన్స్ట్రక్షన్స్ ఇష్యూస్ జాస్ మీటింగ్లో రేస్ చేయాలి అన్నారు, ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ ఎం పి లు ప్రధమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ ఎం పి ల యొక్క వివరాలు నిర్దేశించిన నటువంటి ఫార్మేట్లో ఆఫీసుకు అందించాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , ఎం ఓ లు,డెమో శ్రీదేవి, డి పి హెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ 17-.02- 25 డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు. ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు

తెలియజేశారు త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, డయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు. ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోస్ చేయాలని ఆదేశించినారు ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు 24 లి 7 ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండాలని అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించినారు, కన్స్ట్రక్షన్స్ ఇష్యూస్ జాస్ మీటింగ్లో రేస్ చేయాలి అన్నారు, ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ ఎం పి లు ప్రధమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ ఎం పి ల యొక్క వివరాలు నిర్దేశించిన నటువంటి ఫార్మేట్లో ఆఫీసుకు అందించాలని అదేశించినారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , ఎం ఓ లు,డెమో శ్రీదేవి, డి పి హెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అసత్య ఆరోపణలు, కట్టుకథల ఆదారంగా మీడియా సామాజిక మాధ్యమాలలో వార్తలను ప్రచారం చేయవద్దని అనవసరంగా కేసులలో ఇరుక్కోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టాలి



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 19: జిల్లాలోని 5 మున్సిపాలిటీలో వచ్చే ఆర్థిక సంవత్సరం మున్సిపల్ బడ్జెట్ తుది నివేదిక తయారుచేస్తూ, అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లాలోని 5 మున్సిపాలిటీలో వచ్చే ఆర్థిక సంవత్సరం మున్సిపల్ బడ్జెట్ ప్రిపరేషన్ గూర్చి మున్సిపల్ కమిషనర్, మెప్మా, మున్సిపల్ ఇంజనీర్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడ్జెట్ ప్రిపరేషన్ లో అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించాలి. ముఖ్యంగా మున్సిపల్ యొక్క ఆదాయ వనరులైన ఇన్కమ్ టాక్స్, ప్రాపర్టీ టాక్స్, ఇతరత్రా గ్రాండ్ లను అన్ని దృష్టిలో పెట్టుకోవాలి. వచ్చిన ఆదాయం లో మున్సిపల్ సిబ్బంది జీతాలు, ఎలక్ట్రిసిటీ బిల్, వాటర్ సప్లయ్, శానిటేషన్ పనులతో పాటు తప్పనిసరిగా బడ్జెట్ లో 10శాతం గ్రీన్ బడ్జెట్ అయితే పెట్టాలని సూచించారు. అలాగే మున్సిపాలిటీలలో టాక్స్ కలెక్షన్ మార్చ్ 15వరకు పూర్తి చెయ్యాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. మున్సిపాలిటీలలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై దృష్టి సారించాలని అన్ని వివరాలు వెరిపై చేశాక నిజనిర్ధారణ జరిగితే కూల్చివేత సైతం జరపాలని ఆదేశించారు. టాక్స్ కలెక్షన్ చాలా సంవత్సరాల రేట్ కాకుండా జొనల్ వారీగా కొత్తగా జారి చేసిన రేట్ ప్రకారం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని అన్ని మున్సిపాలిటీలో ఎక్కడ కూడా తాగునీటి కొరత రాకుండ చుసుకోవలని గతం లో నీటి కొరత ఉన్న ప్రాంతాలని గుర్తించి మిషన్ భగీరథ కాకుండా గవర్నమెంట్ పంప్ సెట్ లను అన్ని రిపేర్లు చేసి రెఢీ గా ఉంచుకోవాలి. క్రితం టియుఎఫ్ఐడిసీ కింద చేపట్టిన నిర్మాణాలను సైతం పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు ఆశ్రిత్ కుమార్, మల్లికార్జున్, నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్, పబ్లిసిటీ హెల్త్ డి ఈ లు మహేష్, ప్రేరణ, మెప్మ పిడి హన్మంతు రెడ్డి, ఏఈ, ఆర్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కార్యచరణ రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్/భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వేసవిలో త్రాగునీరు, విద్యుత్ సమస్యలు రాకుండా చేపట్టాల్సిన చర్యలు, యాసంగిలో సాగునీరు, రైతు భరోసా, సంక్షేమ వసతి గృహాలు తనిఖీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వచ్చే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, మంచినీటి పైపులైన్స్ లీకేజీ లు.లేకుండా అరికట్టాలని అన్నారు. ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. యాసంగి పంటలకు సాగునీటి సమస్య రాకుండా ప్రాజెక్టులు, చెరువులల్లో నీటి లభ్యతను పరిశీలించాలని తెలిపారు. నిరంతరం తనికీలు నిర్బహిస్తూ అక్రమ నీటి వాడకాన్ని, నీటి వృధాను అరికట్టాలని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, న విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు



తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని 53 సొసైటీల్లో యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హా ర్ నాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈలు తిరుపతి, యాదగిరి, ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందు పిచికారి పై రైతులకు అవగాహన



లక్షెటిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: మండలం హనుమంతుపల్లి గ్రామంలో బుధవారం ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో పురుగుమందులు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఎం. మహేష్. మాట్లాడుతూ... వివిధ రకాల పంటలకు మందు పిచికారి చేసేటప్పుడు గాలికి ఎదురుగా స్ప్రే చేయరాదని, చిన్నపిల్లలతో స్ప్రే చేయించవద్దని, ముఖానికి హెల్మెట్ ,నోటికి మాస్క్, చేతులకు గ్లౌజులు, కళ్ళజోడు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. స్ప్రే చేసిన అనంతరం చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని మందులు వాడడం వల్ల మనుషులపై, భూమిపై పంటలపై పడే ప్రభావం గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు. గడ్డం కొమరయ్య. చీకటి తిరుపతి. రైతులు పాల్గొన్నారు..

## యాచారంలో పాలు పారబోసి పాడి రైతుల నిరసన



యాచారం, యదార్థవాది, ఫిబ్రవరి19: యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో పాడి రైతులకు పాల బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని రైతులు బుధవారం అందోళనకు దిగారు. మాల్ మదర్ డైరీ సంస్థ సకాలంలో పాల బిల్లులు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ గ్రామానికి చెందిన పాడి రైతులు పాలను రోడ్డుపై పారబోసి నిరసన తెలిపారు. మదర్ డైరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.రైతులకు రూ. 4 లక్షలకు పైగా బిల్లులు రావాలని, సంస్థ బయటి నుంచి ట్యాంకర్ల ద్వారా పాలను కొనుగోలు చేసి వాళ్లకి డబ్బులు సకాలంలో చెల్లిస్తున్నప్పటికీ రైతులకు మాత్రం సకాలంలో డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని మదర్ డైరీ యాజమాన్యంపై రైతులు మండిపడ్డారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోతే రైతులకు జీవనోపాధి ఎలా ఉంటుందని వారు ప్రశ్నించారు. బిల్లులు రాకపోవ డంతో పాడి రైతులపరిస్థితి దయనీయంగామారిందనివారు పేర్కొన్నా రు. మదర్ డైరీని విలీనం చేసి, మదర్ డైరీ అస్తులను స్వాధీనం చేసుకోవాలని సొసైటీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. పాడి రైతులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాల న్నారు. మదర్ డైరీ యాజమాన్యం దిగొచ్చి పాడి రైతులకు బకాయి బిల్లులు చెల్లించే వరకు అందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## 90 వేల రూపాయల చెక్కులు విద్యార్థులకు అందజేత

కమాన్పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: కమాన్ పూర్ (గుండారం) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 11 మంది విద్యార్థినులకు 90000 చెక్కులను బుధవారం అందజేశారు. బాలికల విద్య ప్రోత్సాహం కోసం ట్రస్టు ఆర్థిక సాయం అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ మాట్లాడుతూ మలబార్ నుంచి పొందిన ఆర్థిక సహాయాన్ని ఉన్నత విద్య కోసం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రుల రుణం తీర్చుకునేందుకు క్రమశిక్షణ గా ఉన్నత జీవితం లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. బాలికలను చదివిస్తున్న తల్లిదండ్రులు ఎంతో గొప్ప వారి సహకారం చేయాలన్నారు. రానున్న వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో టి రమేష్ బాబురావు రూపాలను సంజీవ్ గౌడ్, వంశీ, నసీమ, నగేష్, తదితరులు పాల్గొన్నారు.




# పాపం... దేవేందర్ గౌడ్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: దేవేందర్గౌడ్ ఒకప్పుడు తెలుగు రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన బీసీ నేత. ఎన్టీఆర్ పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరిన అయన అంచెలంచెలుగా ఎదిగారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి రాజ్యసభ సభ్యుడిగా సుదర్ఘీ రాజకీయ అనుభవం ఉంది. ఎన్టీఆర్ కేబినెట్లో బీసీ మంత్రిగా, చంద్రబాబు క్యాబినెట్లో హోం మంత్రిపనిచేశారు. ఒక దశలో టీడీపీలో నంబర్ 2గా ఎదిగారు. కానీ ఓ తపుపడు నిర్ణయం అతడి రాజకీయ ప్రయాణానికి బ్రేక్ వేసింది. ఇక చంద్రబాబు నాయుకూడా దేవేందర్గౌడ్ను బాగా ఎంకరేజ్ చేశారు. 1988 నుంచి 2008 వరకు రాజకీయంగా ఎదురు లేకుండా ఉన్నారు. అయితే 2008లో దేవందర్గౌడ్ తీసుకున్న ఓ నిర్ణయం అతని రాజకీయ జీవితానికి శాపంగా మారింది. తెలంగాణ ఉద్యమం విషయంలో టీడీపీని వ్యతిరేకించి పార్టీకి రాజీనామా చేశారు.నవ తెలంగాణ పార్టీ స్థాపించారు. ఈ విషయంలో కేసీఆర్ దేవేందర్గౌడ్కు సారూప్యత ఉంది. కానీ, అది టీడీపీ నుంచి బయటకురావడం వరకే. కేసీఆర్ తెలంగాణ ఉద్యమంతో ఉవ్వెత్తున ఎగిసారు. రాష్ట్రం సాధించి తెలంగాణకు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి కూడా అయ్యారు. దేవేందర్గౌడ్, కేసీఆర్ లక్ష్యం ఒకటే అయినా కేసీఆర్ బాణం సరైన దిశగా పయనించింది. దేవేందర్గౌడ్ బాణం గురి తప్పింది. నవ తెలంగాణ పార్టీ విఫలమైంది. తర్వాత దేవేందర్గౌడ్ మరో తప్పు చేశారు. అయన పార్టీని ప్రజారాజ్యంలో విలీనం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటుకు పోటీ చేసి ఓడిపోయారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా ప్రజల నాటి పట్టుకోవడంలో విఫలమయ్యారు. అ తర్వాత తన తప్పు అర్థమైంది. దీంతో తప్పు ఒప్పుకుని టీడీపీలో చేరి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. తర్వాత అనారోగ్యంతో క్రియాశీల రాజకీయాలకు దూరమయ్యాడు. ఇక చాలాకాలం తర్వాత దేవేందర్గౌడ్ మళ్లీ కనిపించారు. టీడీపీతో తన సహచరుడు అయిన రేవంత్రెడ్డిచేతుల మీదుగా తాను రాసిన విజయ తెలంగాణ బుక్ ఆవిష్కరింపచేశారు. తొందరపాటు నిర్ణయం కారణంగా రాజకీయాల్లో ఉత్థాన పథనాలకు దేవేందర్గౌడ్ ఒక ఉదాహరణ.ఇక నాడు టీడీపీలో దేవేందర్గౌడ్ నంబర్ 2గా ఉన్న సమయంలో అట్టడుగున ఉన్నవారు ఇప్పుడు మంత్రులు, ముఖ్యమత్రి అయ్యారు. రేవంత్రెడ్డి నాడు ఉనికిలోనే లేరు. ఇక ఎర్రబెల్లి దయాకర్ ఎమ్మెల్యేగా ఉన్నా పెద్దగా ప్రాధాన్యం లేదు. తలసాని ఉన్నా అయనకు ప్రాధాన్యం లేదు. కానీ అనేక మంది టీడీపీ నేతలు టీఆర్ఎస్, అలియాస్ బీఆర్ఎస్లో చేరారు. తర్వాత మంత్రులు అయ్యారు. రేవంత్రెడ్డి కాంగ్రెస్లో చేరి సీఎం అయ్యారు. మొత్తంగా సరైన సమయంలో నిర్ణయం తీసుకున్న కేసీఆర్, రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. దేవేందర్గౌడ్ పొలిటికల్ కెరీర్ మాత్రం ముగిసింది.

టాస్మానియా: ఆస్ట్రేలియా ద్వీప రాష్ట్రమైన టాస్మానియాలోని మారుమూల బీచ్‌లో 150కి పైగా సముద్రపు డాల్ఫిన్ జాతి చెందిన ఫాల్స్ కిల్లర్ తిమింగలాలు చిక్కుకుపోయాయని అధికారులు బుధవారం తెలిపారు. టాస్మానియా వాయువ్య తీరంలోని అర్థర్ నది సమీపంలో సముద్ర నిపుణులలతో పాటు పశువైద్యులు కూడా సంఘటనా స్థలంలో ఉన్నారని సహజ వనరులు మరియు పర్యావరణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. తీరానికి చేరిన 157 తిమింగలాలలో 136 ఇప్పటికీ బతికే ఉన్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు. బీచ్ అందుబాటులో లేకపోవడం, సముద్ర పరిస్థితులు,

ఉన్నాయని ఆమె చెప్పింది. ఇది విచారకరమని ఆమె పేర్కొంది. 2022లో, మాక్వేరీ హార్బర్ వద్ద పశ్చిమ తీరంలో 230 పైలట్ తిమింగలాలు దక్షిణాన చిక్కుకున్నాయి. 2020లో అదే ఓడరేవులో ఆస్ట్రేలియన్ చరిత్రలో అత్యధికంగా 470 లాంగ్-ఫిన్డ్ పైలట్ తిమింగలాలు సామూహం ఒడ్డుకు చేరుకుంది. ఈ రెండు సందర్భాలలోనూ చాలా వరకు బీచ్‌కి చేరుకున్న తిమింగలాలు చనిపోయాయి. బీచ్‌కి రావడానికి కారణాలు అస్పష్టంగా ఉన్నాయి. పెద్ద శబ్దాలు, అనారోగ్యం, వృద్ధాప్యం, గాయం, మరియు తీవ్రమైన వాతావరణం వల్ల కలిగే దిక్కుతోచని స్థితి దీనికి కారణాలు కావచ్చు.

బడులను మూతవేసే విషయంలో ఏ ప్రభుత్వమూ తగ్గడం లేదు. టిడిపి, వైసిపి రెండు ప్రభుత్వాలు ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ బడుల గొంతు నొక్కడంలో ఒకేలా వ్యవహరిస్తున్నాయని ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అంటున్నారు. వైసిపి హయాంలో పాఠశాలలు మూతపడుతున్నాయని గగ్గోలు పెట్టిన టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉన్న స్కూళ్లను మూతవేయాలని ప్రయత్నిస్తోంది. ప్రపంచ బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా సాల్ట్ పేరుతో పరోక్షంగా మూతవేసే విధానాలను అవలంబిస్తున్నాయి. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జివో వల్ల వేల పాఠశాలలు మూతబడ్డాయి. ఈ జివోకు ప్రత్యామ్నాయం పేరుతో టిడిపి ప్రభుత్వం ప్రాథమిక విద్యలో మూడు రకాల పాఠశాలలను ప్రవేశపెట్టింది. ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరీ స్కూల్ పేరుతో మూడు రకాల పాఠశాలలను ప్రవేశపెట్టింది. ఫౌండేషన్ పాఠశాలలో పిపి1, పిపి2తో పాటు 1,2 తరగతులు ఉంటాయి. బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో తేస్తున్నారు. పంచాయతీలో ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ పాఠశాలలే ఉండాలని ఆదేశిస్తున్నారు. మోడల్ స్కూల్ దూరంగా ఉండే విద్యార్థులు బేసిక్ స్కూల్‌కు వెళ్తారని, దానిని కూడా కొనసాగించాలని కోరుతున్న ఉపాధ్యాయులను కించపరిచే విధంగా ఉన్నతాధికారులే మాట్లాడుతున్నట్లు టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 3,4,5 తరగతులకు బడి దూరమయితే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలకు పంపుతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా ఉన్నతాధికారులు ఉపాధ్యాయుల మాటలను పెడచెవిన పెడుతున్నారు. ప్రతి నెల మూడో శనివారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన ఈ సమావేశాల్లో ఈ అంశంపై ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది. పాఠశాలలను మూసివేయ డానికి లేదా విలీనం చేయడానికి స్థానిక ప్రజలను ఒప్పించే బాధ్యత కూడా ఉపాధ్యాయులదేనని అధికారులు చెప్పడంతో దానిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైందని సమాచారం.

# ఆసియాను శాసిస్తున్న ఇండియన్ బిలీయనీర్స్

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: ఆసియాలోని సంపద చార్టులలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కొన్నేళ్లుగా అగ్రస్థానంలో ఉంటున్నారు. తాజాగా ఈ జాబితాలో పలు భారతీ కుటుంబాలు కూడా చేరాయి. ప్రపంచంలో అత్యంత ధనవంతుడు టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్. ప్రస్తుతం డోస్ చైర్‌పర్సన్‌గా కూడా ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నారు. కానీ, రెండేమూడేళ్లుగా మస్కే అగ్రస్థానంలో ఉంటున్నారు. ఇక ఆసియా ధనవంతుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ టాప్ వన్‌లో ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నా.. అగ్రస్థానంలో అంబానీ కుటుంబమే ఉంది. తాజాగా బ్లూమ్‌బెర్గ్ ఆసియాలో అత్యంత సంపన్నులైన 20 జాబితా విడుదల చేసింది. ఇందులో ఆరుగురు భారతీయులు ఉన్నారుఅంబానీ కుటుంబం 90.5 బిలియన్ డాలర్ల సంపదతో బ్లూమ్‌బెర్గ్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. ఈ కుటుంబానికి చెందిన ప్రధాన సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. దివంగత పారిశ్రామికవేత్త ధీరూభాయ్ అంబానీ కుమారుడు ముఖేష్ అంబానీ నేతృత్వంలో ఈ సంస్థ ఉంది. అతని నివాసం, 27 అంతస్తుల భవనం, ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన ప్రైవేట్ నివాసంగా పిలువబడుతుంది. జాబితాలో రెండోస్థానంలో థాయిలాండ్‌లోని చీరవనాంట్ కుటుంబం, మొత్తం సంపద 42.6 బిలియన్ డాలర్లు. ఇది అంబానీల సంపదలో సగం కంటే తక్కువ. ఈ కుటుంబం ఆహారం, రిటైల్ మరియు టెలికాం యూనిట్లను నిర్వహించే చారోయెన్ పోక్‌ఫాండ్ గ్రూప్‌ను కలిగి ఉంది. బ్యాంక్ సెంట్రల్ ఆసియాతో వారి విజయం, పొగాకు వ్యాపారంతో వారి ప్రారంభం కారణంగా ఇండోనేషియాకు చెందిన హార్టోనో కుటుంబం 42.2 బిలియన్ల డాలర్ల సంపదతో తదుపరి స్థానంలో ఉంది. జాబితాలో నాల్గవ స్థానంలో భారతదేశానికి చెందిన మిస్త్రీ కుటుంబం ఉంది, ఈ కుటుంబం సంపద 37.5 బిలియన్ల డాలర్లు. ఈ కుటుంబానికి చెందిన షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఇంజనీరింగ్ నిర్మాణంతో సహా బహుళ రంగాలలో పనిచేస్తుంది. భారతదేశంలోని అతిపెద్ద సమ్మేళన సంస్థలలో ఒకటైన టాటా గ్రూప్‌లో ఈ కుటుంబం గణనీయమైన వాటాను కలిగి ఉంది. ఐదవ స్థానంలో హాంకాంగ్‌లోని అతిపెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన సన్ హంగ్ కై ప్రాపర్టీస్‌ను కలిగి ఉన్న హాంకాంగ్‌కు చెందిన క్వాక్ కుటుంబం ఉంది. ఈ కుటుంబ సంపద 35.6 బిలియన్ల డాలర్లుతైవాన్‌కు చెందిన త్సాయ్ కుటుంబం 30.9 బిలియన్ల డాలర్లతో ఆరవ స్థానంలో ఉంది. ఈ కుటుంబ సంపద ప్రధానంగా కాథే లైఫ్ ఇన్సూరెన్స్ మరియు ఫుబన్ ఇన్సూరెన్స్ నుండి వచ్చింది, అదే సమయంలో రియల్ ఎస్టేట్ మరియు టెలికాం వంటి ఇతర రంగాలలోకి కూడా విస్తరించింది. భారతదేశానికి చెందిన జిందాల్ కుటుంబం 28.1 బిలియన్ల డాలర్ల నికర విలువతో ఏడవ స్థానంలో ఉంది. ఇది ఉక్కు, శక్తి, సిమెంట్ మరియు క్రీడలు వంటి రంగాలలో వ్యాపార ప్రయోజనాలను కలిగి ఉన్న ప్రసిద్ధ ??క జిందాల్ గ్రూప్‌ను కలిగి ఉంది. థాయ్‌లాండ్‌కు చెందిన యూవిధ్య కుటుంబం ఎనిమిదో స్థానంలో నిలిచింది, వీరికి టీసీపీ గ్రూప్ ఉంది. వీరి సంపద 25.7 బిలియన్ల డాలర్లు. ఈ గ్రూప్ రెడ్ బుల్ అనే ఎనర్జీ డ్రింక్‌ను ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేస్తుంది. బిర్లా కుటుంబం జాబితాలో తొమ్మిదవ స్థానంలో ఉంది. 23.0 బిలియన్ల డాలర్ల నికర విలువతో, ఆదిత్య బిర్లా గ్రూప్ ఆర్థిక సేవలు, మెటల్ మరియు రిటైల్ వంటి పరిశ్రమలలో ఆసక్తిని కలిగి ఉంది. శామ్‌సంగ్‌ను నడుపుతున్న దక్షిణ కొరియాకు చెందిన లీ కుటుంబం 22.7 బిలియన్ల డాలర్ల సంపదతో జాబితాలో పదవ స్థానంలో నిలిచింది. అలాగే, బజాజ్, హిందూజా కుటుంబాలు వరుసగా 20.1 బిలియన్లు 15.2 బిలియన్ల డాలర్ల నికర విలువతో ప్రపంచ వ్యాపార వేదికపై భారతదేశం ప్రభావాన్ని ప్రదర్శిస్తూ టాప్ 20లో ఉన్నాయి.

# ఫ్లై ఓవర్లు కింద గేమింగ్ జోన్స్..

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించిన సంగతి తెలిసిందే. చాలా ప్రాంతాల్లో కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించారు. కొన్ని ఏరియాల్లో అయితే కి.మీ పొడవునా వీటిని ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లైఓవర్ల కింద చాలా విశాలమైన స్థలాలు ఉన్నాయి. ప్రస్తుతం అవి నిరూపయోగంగా ఉండగా.. మల్టీ పర్పస్‌గా వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఎక్కువ వెడల్పు ఉన్న పైవంతెనలను జీహెచ్ఎంసీ అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటికే షేక్‌పేట ఫ్లైఓవర్‌ను క్రీడా మైదానంలా మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం చాలా కాలనీలకు పార్కులు, ఆట స్థలాల కొరత ఉండగా.. దాన్ని కొంత వరకైనా భర్తీ చేసేందుకు.. ఫ్లైఓవర్ల కింద ఉండే స్థలాన్ని ఉపయోగించుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సీఎం సూచనల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు నగరంలోని ఫ్లైఓవర్లపై అధ్యయనం చేస్తున్నారు. ఎక్కడైతే మల్టీపర్పస్‌గా వినియోగించుకోవటానికి వీలుటుందో వాటిపై అధ్యయనం చేస్తున్నారు. షేక్‌పేట పైవంతెన మొ?త్తం పొడవు 2.5కి.మీ కాగా, 24మీటర్ల వెడల్పుతో దీన్ని నిర్మించారు. 24 మీటర్ల వెడల్పుతో ఫ్లైఓవర్ కింద ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించారు. సీఎం ఆదేశాల మేరకు అక్కడ పార్కు, గేమింగ్ జోన్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇక ఆరాంఘర్-జూపార్కు కొత్త ఫ్లైఓవర్, జేఎన్‌టీయూ నుంచి మలేషియన్ టౌన్‌షిప్ ఫ్లైఓవర్, కొత్తగూడ కూడలి ఫ్లైఓవర్, లాలాపేట, నాగోల్, కామినేని కూడళ్ల ఫ్లైఓవర్లు కూడా చాలా ఎక్కువ వెడల్పుతో నిర్మించారు. వాటి కింద క్రీడా వసతులు కల్పించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఒకటో పిల్లరు నుంచి రెండో పిల్లరు మధ్య పచ్చదనానికి పాధాన్యం ఇస్తూ మొక్కలు, వాటి చుట్టూ కుర్చీలు, నడక మార్గం ఏర్పాటు చేస్తారు. రెండు, మూడో పిల్లర్ల మధ్య కార్లు, బైకులకు పార్కింగ్ వసతి కల్పిస్తారు. మూడు, నాలుగో పిల్లర్ల మధ్య యోగా సెంటర్, పిల్లల పార్కు, ఓపెన్ జిమ్ వంటివి ఏర్పాటు చేయనున్నారు. నాలుగు, ఐదో పిల్లర్ల మధ్య స్కేటింగ్ రింగ్, ఐదు, ఆరో పిల్లర్ల మధ్య బ్యాడ్మింటన్ కోర్టు, సీటింగ్ ఏరియా ఏర్పాటు చేస్తారు. ఆరు, ఏడో పిల్లర్ల మధ్య బాక్స్ క్రికెట్. ఏడు, ఎనిమిదో పిల్లర్ల మధ్య మొక్కలు, కుర్చీలు. ఏర్పాటు చేస్తారు. ఒకటో పిల్లరు నుంచి ఎనిమిదో పిల్లరును కలుపుతూ అంచుల్లో వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్యాబోధన



నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు. బుధవారం రోజున కాసిపేట ఎస్సి కాలనీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు ప్రతిరోజు పోషక పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు వారి ఆరోగ్య పరిస్థితులను కూడా వారానికి ఒకసారి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పిల్లలకు అర్థమయ్యే రీతిలో వారికి విద్యను అందించడం జరుగుతుందన్నారు .అలాగే కేంద్రానికి వచ్చే గర్భిణీలకు కూడా పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం తులసి ,ఆశా వర్కర్లు శ్రీలత, ప్రవంతి ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**శివాజీ చిత్రపటంతో ఐబి కేంద్రంలో భారీ ర్యాలీ**

తాండూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి19: తాండూర్ మండల కేంద్రంలో బుధవారం రోజున చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని వేడుకలను కన్నుల పండుగ జరుపుకున్నారు .కిష్టంపేట బస్టాండ్ సమీపంలోని హనుమాన్ మందిరం నుండి శివాజీ చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసి డీజే చప్పులతో యువకుల సాంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు .తాండూర్ మండలం ఛత్రపతి ఉత్సవ కమిటీ సభ్యులు దుగ్యాల ప్రదీప్ రావు, విష్ణు కళ్యాణ్, సంతోష్ ,ఏమూర్ల ప్రవీణ్, మద్దికుంట అనుదీప్ ,తాళ్లపల్లి అభ్జిత్ గౌడ్ ,కుమార్ పెద్ద ఎత్తున యువకులు భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అచ్చులాపూర్ గ్రామంలో గట్టు సంతోష్ కుమార్ ,చోధన్, రాజయ్య ,మహాదేవ్ ,ప్రవీణ్, సతీష్ ,శ్రావణ్ ,గోపాల్ అధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని జెండాను అవిష్కరించి సంబరాలను ఘనంగా నిర్వహించారు .ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఎస్సై కిరణ్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తును నిర్వహించారు.



# 'కుంభమేళా' నేరాలు



కుంభమేళా జరుగుతున్న ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరిన యాత్రికులు ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో శనివారం రాత్రి తొక్కిసలాటలో 18 మంది మరణించడం దిగ్భ్రాంతి కలిగించే విషయం. చనిపోయిన వారిలో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉండటం కలిచివేస్తుంది. ఈ దుర్ఘటనలో పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇంకా కొందరి పరిస్థితి విషమంగానే ఉందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తొక్కిసలాటపై ప్రభుత్వం ఇద్దరు అధికారులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. విచారణ ప్రారంభించిన సదరు కమిటీ అప్పుడే కేంద్ర ప్రభుత్వం, రైల్వేశాఖ వైఫల్యాలను కప్పెట్టేందుకు నానా తంటాలూ పడుతోంది. ప్లాట్‌ఫారాలకు ఒకే పేరు కలిగిన రైళ్లు వస్తాయని రైల్వేస్టేషన్‌లో చేసిన అనౌన్స్‌మెంట్, అప్పటికే ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన మూడు రైళ్లు ఆలస్యం కావడం, ప్రయాణీకుల అనూహ్య రద్దీ, ఇరుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి%శా% ఏవేవో కారణాలను లీకుల రూపంలో వండి వారుస్తోంది. ఉన్నత స్థాయి కమిటీ నివేదిక పూర్తి స్థాయిలో తయారు కాకుండానే నిర్ధారణలకు రావడం బట్టి చివరికి ఏమవుతుందో ఊహించడం పెద్ద కష్టమేం కాదు. గతంలో పలు రైలు ప్రమాదాల విచారణలకు ఏ గతి పట్టించారో ఇదీ అంతేనని అర్థమవుతుంది. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాలు, ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వంలోని పలువురి సంతాపాలు కంటి తుడుపు చర్యలుగానే కనిపిస్తాయి. త్రివేణి సంగమంలో నెల రోజుల పాటు యుపి బిజెపి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన మహా కుంభమేళాలో, ఆ పేరిట జరిగిన వరుస ప్రమాదాల్లో ఎంత మంది అశువులు బాసారో లెక్కలేదు. గత నెల 29న మౌని అమావాస్య నాడు లక్షలాది మంది ప్రయాగ్‌రాజ్ చేరడంతో పెద్ద ఎత్తున తొక్కిసలాట జరగ్గా 30 మంది చనిపోయారని, 60 మంది వరకు గాయపడ్డారని యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. అంతకు కొన్ని రెట్ల మంది మరణించారని, క్షతగాత్రులయ్యారని ప్రతిపక్షాలు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కరోనా సమయంలో గంగానదిలో కొట్టుకొచ్చిన మృతదేహాలను గుర్తుకు తెచ్చుకుంటే ప్రతిపక్షాల విమర్శలను కొట్టిపారేయలేం. ప్రయాగ్‌రాజ్‌లో ఇప్పటి వరకు ఏడు అగ్ని ప్రమాదాలు సంభవించాయన్నది ఒక లెక్క. యావత్ దేశాన్నీ నివ్వెరపాటుకు గురిచేసిన మౌని అమావాస్య రోజు నాటి తొక్కిసలాటకూ ఒక చోట అగ్ని రాజుకోవడమే హేతువని తెలుస్తోంది. ఇంతటి ఘోర ఉదంతాలను అటు మోడీ సర్కారు ఇటు యోగి సర్కారు లైట్ తీసుకుంటున్నాయనడానికి వరుస ఘటనలే నిదర్శనాలు. కుంభమేళాకు కేంద్ర ప్రభుత్వం, యోగి సర్కారు కల్పించిన ప్రచారానికి ఆకాశమే హద్దు. మీడియాలో వందల కోట్ల రూపాయల అడ్వర్టయిజ్‌మెంట్లు ఒక ఎత్తు కాగా, ప్రధాన స్రవంతి మీడియాకు అదే పని పెట్టడం మరో ఎత్తు. కుంభమేళాకు వెళ్లకపోతే మానవ జీవితం దండగన్న స్థాయికి ఫోబియాను ప్రజల్లో కల్పించారు. గోడీ మీడియాతో పాటు సంఘ్‌పరివారం సైతం రెచ్చిపోయింది. కుంభమేళాకు ఏడు వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని యోగి సర్కారు ప్రకటించింది కూడా. 40 కోట్ల మంది వస్తారని అంచనా వేసి అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేశామంది. కాని అవి ఎంత డొల్లగా ఉన్నాయో దుర్ఘటనలు విదితం చేస్తున్నాయి. కుంభమేళాతో రెండు మూడు లక్షల కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఊహించినదానికంటే ఇప్పటికే 50 కోట్ల జనం దాటారంటున్నారు. ఇంత మంది పాల్గొంటారని తెలిసి కూడా తగిన ముందస్తు భద్రతా, రక్షణ చర్యలు చేపట్టకపోవడం మోడీ, యోగి ప్రభుత్వాల దారుణ నిర్లక్ష్యానికి పరాకాష్ట. యాత్రికుల ప్రాణాలంటే లెక్కలేనితనం. వరుస తొక్కిసలాటలు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రమాదకర స్థాయికి చేరిన నీటి, గాలి కాలుష్యం చూస్తుంటే ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి లవలేశమాత్రం కేంద్రం, యుపి ప్రభుత్వం బాధ్యతపడలేదని స్పష్టమవుతుంది. ఇవన్నీ కేంద్రం, యోగి ప్రభుత్వ నేరాలుగా పరిగణించాల్సి ఉంటుంది. పలువురు యాత్రికుల ప్రాణాలను హరించిన, అస్వస్థుల పాల్జేసిన కుంభమేళా సంబంధ అన్ని దుర్ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను నిర్ధారించి శిక్షిస్తేనే భవిష్యత్తులో యాత్రికులకు కాస్తంత భరోసా సిద్ధిస్తుంది. ఢిల్లీ తొక్కిసలాటకు బాధ్యత వహించి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజీనామా చేయాలన్న డిమాండ్ ధర్మ సమ్మతమే!

# మోనాలిసా విషయంలో ఆ ఇద్దరి మధ్య గొడవ

## చిత్ర నిర్మాణంలో అడ్డంకులు తప్పవా..?



రాత్రికి రాత్రే వైరల్‌గా మారింది మోనాలిసా. తన తేనె కళ్లు, అందం, చిరునవ్వుతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. దీంతో తన పూసల బిజినెస్ వదిలేసి తన గ్రామంకి వెళ్లిపోయింది. ఇదిలావుంటే మోనాలిసా పరిస్థితి తెలుసుకున్న బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆమె చిత్రాలు చూసి హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని తెలిపాడు. ఇప్పటికే మణిపూర్ నేపథ్యంలో రాబోతున్న ఒక మూవీకి సంతకం కూడా చేసింది మోనాలిసా. ఈ సినిమా కోసమే ప్రస్తుతం యాక్టింగ్ పై ట్రెయినింగ్ కూడా తీసుకుంటుంది మోనాలిసా. మరోవైపు మోనాలిసాకి సంబంధించిన అన్ని పనులను దగ్గరుండి చూసుకుంటున్నాడు దర్శకుడు సనోజ్ మిశ్రా. అయితే సనోజ్ మిశ్రా .. మోనాలిసాతో క్లోజ్‌గా ఉండటంపై బాలీవుడ్ నిర్మాత జితేంద్ర నారాయణ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సనోజ్ మిశ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సనోజ్ మోనాలిసాను పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారని, అమెను ట్రాప్ చేస్తున్నారని, తప్పుదారి పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై సనోజ్ మిశ్రా స్పందించారు. మోనాలిసా నా కూతురు లాంటిదని తెలిపాడు. ఆమె నా కూతురు వయసు ఉంటుంది. నేను అమెను వేధించట్లేదు. ఆమె ఇష్టపూర్వకంగానే సినిమాలో నటిస్తుంది. మోనాలిసా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అమెను నేనే యాక్టింగ్ నేర్పిస్తున్నాను. ఇది తప్పుదోవ పట్టించడం కాదు. తనకి యాక్టింగ్ వచ్చింది అన్నప్పుడు సినిమా స్టార్ట్ చేస్తానని తెలిపాడు. మరో వైపు జితేంద్ర నారాయణ్‌పై కూడా విమర్శలు కూడా గుప్పించాడు. తన అబద్ధాలతో మొత్తం దేశాన్నే ట్రాప్ లోకి లాగుతున్నాడని మండిపడ్డారు. ఇక వీరిద్దరి గొడవతో ప్రాజెక్ట్ ఆగిపోతుందేమోనని భయపడుతుంది మోనాలిసా.

# ఐపీఎస్,ఐఏఎస్‌లు పాసవ్వొచ్చు..

## కానీ అమ్మాయిలు సినిమాలకు రావడం కష్టం





సినిమా ఇండ్రస్ట్రీలోకి అమ్మాయిలు రావడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంటి నటి ధన్య బాలకృష్ణన్. ఆమె కీలక పాత్రలో వస్తున్న తాజా చిత్రం బాపు ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ.. అనేది ఉపశీర్షిక. సీనియర్ నటులు బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ సినిమాకు దయా దర్శకత్వం వహిస్తుండగా.. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో ధన్య మాట్లాడుతూ.. బాపు అనే సినిమా నా కెరియర్‌లో నేను ఎప్పుడూ నా లైఫ్‌లో మర్చిపోని ఒక ప్రాజెక్ట్ ఇది. ఎందు కంటే ఎందుకంటే ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు ఈ సినిమా చేసినందుకు. సిటీ అనేది ఒక శరీరం అయితే పల్లెటూరు అనేది దాని ఆత్మ. అందుకు పల్లెటూరు మీద వచ్చే సినిమాలలో ఒక ఆత్మ దాగి ఉంటుంది. అందుకే మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికి ఒక పల్లెటూరు కథ చేయమని.. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. ముందుగా నేను నటి అవుదాం అనుకుంటున్నాను అని చెప్పినప్పుడు మా నాన్న ఒకే చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం. ఇండియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. మేము పాస్ అవ్వొచ్చు కానీ.. అమ్మ నాన్నల్ని ఒప్పించడం వాళ్ళ చుట్టాలు ఉన్న వాళ్ళని ఒప్పించడం అనేది చాలాకష్టం. అలాంటి పరిస్థితుల్లో నాన్న నన్ను నమ్మాడు. నేను ఇండ్రస్ట్రీకి వెళ్లిన అనంతరం కూడా ఎప్పుడు అక్కడ ఎలా ఉంది పరిస్థితి అని అడుగలేదు. అలాంటి ఫ్యామిలీకి అలాంటి నాన్నకి పుట్టినందుకు నేను చాలా గర్వపడుతున్నాను అంటూ ధన్య చెప్పుకోచ్చింది.

# రాజమౌళికి లవ్ ట్రాక్..

## అది నిజమేనా.. ఏఐ సృష్టా..?



టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమాల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? ఇప్పటి పాపులర్, హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి.. ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మీ కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు వండర్‌గా ఫీల్ అవుతున్నారు. వీరిద్దరూ ఎప్పుడు నటించారు? ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఇది నిజం కాదని.. ఏఐ జనరేటెడ్ వీడియో అని కామెంట్స్ చేస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన రాజమౌళి 'శాంతి నివాసం' అనే సీరియల్‌తో దర్శకుడిగా మారారు. తదుపరి ఆయన స్టూడెంట్ నం. 1'తో వెండితెరకు దర్శకుడిగా పరిచయమయ్యారు. అక్కడి నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకూ జక్కన్న సాధించిన ఘనత అందరికీ తెలిసిందే! ప్రస్తుతం ఆయన మహేశ్‌బాబు ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నారు.




# ప్రభాస్ స్పీరిట్ ప్రాజెక్టులో డైరెక్టర్ వంగా కండీషన్స్





అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. దాదాపు రూ. 300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా కోసం దర్శకుడు సందీప్ వంగా నటినటులందరికి కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రాజమౌళి ఎస్ఎస్ఎంబీ ప్రాజెక్ట్ కోసం చిత్రబృందానికి కండిషన్స్ పెట్టిన విషయం తెలిసిందే. రాజమౌళి సినిమా కంప్లీట్ అయ్యేంతవరకు మూవీకి సంబంధించిన ఎటువంటి అప్‌డేట్‌లను బయటపెట్టడానికి వీల్లేదంటూ బాండ్ కూడా రాయించుకున్నాడు రాజమౌళి. అయితే ఇదే పనిని ఇప్పుడు సందీప్ కూడా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్‌తో తెరకెక్కించబోతున్న సినిమాకి సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే సినిమాలో నటించే నటినటులతో పాటు హీరో హీరోయిన్లకి కూడా ఎటువంటి అప్‌డేట్స్ బయటపెట్టవద్దని బాండ్ రాసుకోబోతున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో ప్రభాస్ లుక్‌కి సంబంధించి కూడా సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. మూవీలో ప్రభాస్ లుక్ కీలకం అని.. ఒకవేళ సినిమా షూటింగ్ మధ్యలో లుక్ మార్చుకున్న సినిమాకి ఎఫెక్ట్ పడుతుందని అందుకనే ఏది మార్చకుండా సినిమా అయ్యేవరకు ప్రభాస్ అలానే ఉండలాని సందీప్ ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ



చైల్డ్ ఆర్టిస్ట్ గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్‌లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో ఫుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడిస్ తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోందీ బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్ తో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫొటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.